RNI NO.TELTEL / 2013 /50370

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 08.11.2024 | సంపుటి : 11 సంచిక : 117 | పేజీలు : 12 వెల: రూ. 4/-




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## నేతాని పదాన్ని సవరించండి

ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో నేతకానికి బదులు నేతాని పడిందని, నేతకానిల విజ్ఞప్తి మేరకు ఆ పదాన్ని సవరించాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు.

వివరాలు 2లో..



## కేసులకు భయపడను.. ప్రశ్నించడం మానను

### స్పష్టం చేసిన కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రానికి రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినందుకు నాపై కేసు పెడతారా?" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ హామీలపై

మిగతా 2లో..

### వాస్తు పిచ్చితో ప్రజాధనం

## దుర్వినియోగం చేస్తారా!

3లో

హరీశ్‌రావు విమర్శలు



# నేడు సీఎం మూసీ పరీవాహక యాత్ర

### జనంతో ముఖ్యమంత్రి ముఖాముఖి

- వలిగొండ వద్ద ప్రారంభం కానున్న కార్యక్రమం
- యాదాద్రి ఆలయ అభివృద్ధిపైనా అధికారులతో సమీక్ష

**హైదరాబాద్(జనంసాక్షి):**మూసీ ప్రాంత పర్యటనకు సర్వం సిద్ధం అయింది. నేడు మూసీ ప్రాంతంలో సీఎం రేవంత్ పాదయాత్ర నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సీఎం పర్యటన వివరాలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు కుటుంబ సమేతంగా హెలికాప్టర్‌లో ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. స్వామి వారి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం వైటీడీఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం గంటలకు వలిగొండ మండలం సంగెం గ్రామం చేరుకుంటారు. మూసీ పరివాహక ప్రాంత రైతులతో మూసీ

మిగతా 2లో..

### త్వరలో అణుబాంబు

# పేలనుంది



### మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

- లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. నిర్విరామంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- తల తాకట్టు పెట్టైనా డిసెంబర్ లోపు రూ.13 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతాం
- కేటీఆర్‌కు అవినీతి భయం పట్టుకుంది
- విదేశాలకు అక్రమమార్గంలో జనం సొమ్ము
- దోషులను వదిలేది లేదు
- ఎంత పెద్దవారికైనా చట్టం చుట్టం కాదని హెచ్చరిక

**వరంగల్,మహబూబాబాద్(జనంసాక్షి):** త్వరలో ఆటమ్‌బాంబు పేలుతుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ.."తప్పు చేసిన వాళ్లకు నాటుబాంబు కాదు.. లక్ష్మీబాంబు కాదు.. ఆటమ్‌బాంబు పేలబోతోంది. జనం సొమ్మును అక్రమమార్గంలో విదేశాలకు పంపారు. ఎంత పెద్దవాళ్లకైనా చట్టం చుట్టం కాదు. రూ.55 కోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయో తేలుస్తాం. తప్పు చేయనివాళ్లు ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు.వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులున్నా.. సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యానికి 11 నెలలు నిండాయని చెప్పారు. కాగా 'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు

మిగతా 2లో..

## వ్యాపారానికి కాదు..ఆ పేరుతో గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

### బీజేపీ విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు

మిగతా 10లో..

### ఉద్యోగ నియామక ఎంపిక ప్రక్రియలో

## రూల్స్ మార్చొద్దు

### సుప్రీంకోర్టు తీర్పు




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది.

మిగతా 2లో..



## చెరువుల పునరుద్ధరణకు అధ్యయనం.. బెంగుళూరుకు హైడ్రా..

### వరదల నివారణ చర్యలపైనా స్టడీ

**హైదరాబాద్(జనంసాక్షి):**బెంగళూరులో చెరువుల పునరుద్దరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్దరించారు. వీటిని పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు

మిగతా 2లో..



### ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియలో

# రూల్స్ మార్చొద్దు

ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చుడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

## నానాటికీ క్షీణిస్తోన్న గాలి నాణ్యత

### ఢిల్లీలో దారుణంగా పెరిగిన వాయుకాలుష్యం

### కట్టడిపై కేంద్రం సీరియస్.. జరిమానాలు రెట్టింపు



**జనంసాక్షి:**ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని కట్టడి చేయడానికి కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకొంది. రైతులు తమ పంట వ్యర్థాలను దహనం చేస్తే అత్యధికంగా రూ.30 వేలు వరకు జరిమానా విధించాలని నిర్ణయించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యతను పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకొంది.తక్షణం అమల్లోకి వచ్చిన సరికొత్త నిబంధనల ప్రకారం 2 ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతు వ్యర్థాలను దహనం చేస్తే రూ.5 వేలు జరిమానా చెల్లించాలి. అదే 2-5 ఎకరాల మధ్యలోని వారు రూ.10 వేలు, అంతకంటే ఎక్కువ భూమి ఉంటే రూ.30 వేలు ఫైన్ వేస్తారు. ఈ సరికొత్త నిబంధనలు 'ది కమిషన్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ చట్టం-2021'లో భాగం.గత నెల చివర్లో ఢిల్లీలో కాలుష్యంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీరును తప్పుపట్టింది. పర్యావరణ పరిరక్షణకు కేంద్రం పదును లేని చట్టాలు చేస్తోందని వ్యాఖ్యానించింది. అసలు ఈ చట్టాలను అమలుచేయడానికి అధికారులను నియమించడం లేదని తప్పుపట్టింది. ఈసందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి స్పందిస్తూ పర్యావరణ చట్టాల్లో జరిమానాలను బలంగా అమలుచేస్తామని న్యాయస్థానానికి చెప్పారు. నిబంధనలను మరో పది రోజుల్లో కఠినతరం చేస్తామని హామీ ఇచ్చారు. కొన్నాళ్లుగా ఢిల్లీ చుట్టుపక్కల గాలి నాణ్యత ఘోరంగా మారింది. ఇక్కడ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 356కు చేరింది. దీంతో కేంద్రం జరిమానా మొత్తాల్ని పెంచింది.

### మానవ అక్రమ రవాణా..

## ఆరుగురికి జీవిత ఖైదు

హైదరాబాద్(జనంసాక్షి)

మానవ అక్రమ రవాణా కేసులో ఆరుగురు నిందితులకు హైదరాబాద్ ఎన్ఐఏ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఉద్యోగాల పేరిట బంగ్లాదేశ్ నుంచి మహిళలను తీసుకొచ్చి బలవంతంగా వ్యభిచారంలోకి దించినట్లు కోర్టు నిర్ధరించింది.2019లో పాతబస్తీలోని చత్రినాక ఠాణాలో నమోదైన కేసు ఆధారంగా.. ఎన్ఐఏ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులపై కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. నిందితులు యూసఫ్ ఖాన్, అతడి భార్య బీతి బేగం, సోజిబ్, రాహుల్, అబ్దుల్ సలాం, షీలాలకు జీవిత ఖైదు విధించింది.

# నేడు సీఎం మూసీ పరీవాహక యాత్ర



నది వెంట పాదయాత్ర ద్వారా భీమ లింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం మూసీ పరివాహ ప్రాంతం రైతులతో సమావేశం అవుతారని, మూసీ మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్న రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకుంటారని వివరించారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మూసీ నది పునరుజ్జీవం విషయంలో ముందుకే వెళతామంటూ ఇటీవల స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ దిశగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు మూసీ నది కాలుష్యం కారణంగా భువనగిరి జిల్లాలోని పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురానున్నారు. ఈ మేరకు బాధిత ప్రజలతో స్వయంగా పర్యటించనున్నారు. దీంతోపాటు మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్నసాగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు 200 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణానికి పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో మూసీ కాలుష్య బాధితులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న మాటా-ముచ్చట కార్యక్రమం ప్రత్యేకంగా నిలవనుంది. ఈ జిల్లాలో ముఖ్యంగా నాగారం నుంచి ఇంద్రపాలనగరం వరకు మూసీ నది పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, రైతులు మూసీ కాలుష్యంతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యం, పంటల పరంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. వీరితోపాటు సంగెం నుంచి బొల్లంపల్లి వరకు కూడా మూసీ నది పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి.. దశాబ్దాలుగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను అడిగి తెలుసుకోనున్నారు. అదే సమయంలో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు.. వారి కష్టాలను ఎలా తీరుస్తుందన్నదీ వివరించనున్నారు. తద్వా రా మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టుకు ప్రజల మద్దతును కూడగట్టనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## చెరువుల పునరుద్ధరణకు అధ్యయనం..

# బెంగుళూరుకు హైడ్రా..

బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను



సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జివం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.

## నేతాని పదాన్ని సవరించండి

### సీఎంకు ఎమ్మెల్యే వివేక్ విజ్ఞప్తి



హైదరాబాద్ (జనంసాక్షి) : ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో నేతకానికి బదులు నేతాని పడిందని, నేతకానిల విజ్ఞప్తి మేరకు ఆ పదాన్ని సవరించాలని తాను సీఎం దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇటీవలే ఓ లేఖ ద్వారా ముఖ్యమంత్రికి విన్నవించినట్టు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీచేశారని, త్వరలోనే సమస్య పరిష్కారమ వుతుందని తెలిపారు. సున్నితమైన ఈ అంశంపై రాజకీయం చేయొద్దని కోరారు. గడిచిన ఎన్నికల్లో తనకు నేతకాని సోదరుల మద్దతు మరువలేనిదని ఎమ్మెల్యే వివేక్ గుర్తుచేశారు.

## సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్!

### భారతీయ సంతతి వ్యక్తికి కీలక పదవి అప్పగించేందుకు ట్రంప్ ప్రయత్నాలు

న్యూయార్క్(జనంసాక్షి):

సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్ధంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు. 1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు.

## ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి గొప్ప వ్యూహం: అమిత్ షా

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళుతున్నామని తెలిపారు.'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తున్నా. దేశం తరఫున వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' నినాదంతో ముందుకెళ్తోంది. ప్రస్తుతం ప్రపంచం అంతా ఈ విధానాన్నే అనుసరిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు."ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటుచేశాం. అయితే.. ఉగ్రవాదులు ఎలా దాడి చేసినా దాన్ని మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# త్వరలో అణుబాంబు పేలనుంది

చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా..? అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంటారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.

# ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు



- 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- దళారులతో కుమ్మక్కైన మిల్లర్లు
- ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్ గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

# కేసులకు భయపడను. ప్రశ్నించడం మానను

ప్రశ్నిస్తూనే ఉంటానని చెప్పారు. ఫార్ములా-ఈ కారు రేస్ వ్యవహారంలో ఒప్పందం కుదరడానికి ముందే నిధులు చెల్లించడం.. అందులోనూ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడంపై విచారణ వేగవంతమైన నేపథ్యంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖఖీ) స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు."జైలుకెళ్లేందుకైనా నేను సిద్ధమే. జైల్లో పెడితే యోగా చేసి.. పాదయాత్రకు సిద్ధపడతా. రాజ్‌భవన్‌లో కాంగ్రెస్, భాజపా ఒక్కటవుతున్నాయి. ఆ రెండు పార్టీలు ఒక్కటై భారాసను ఖతం చేసేందుకు యత్నిస్తున్నాయి. నన్ను విచారించేందుకు అనుమతివ్వడం గవర్నర్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపడితే ఎదుర్కొంటా. విశ్వనగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చాలనే ఉద్దేశంతోనే ఫార్ములా-ఈ కారు రేసింగ్‌ను ఏర్పాటు చేశాం.ఫార్ములా-1 రేసింగ్‌ను నిర్వహించేందుకు అనేక దేశాలు పోటీ పడతాయి. అయితే, దానిని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు నిర్వాహకులు అంగీకరించకపోవడంతో ఫార్ములా-ఈ రేసింగ్‌కు మొగ్గు చూపాం. ఫార్ములా-1 రేసింగ్ తొలిసారి 1946లో జరిగింది. ఈ రేస్ నిర్వహణకు అనేక దేశాలు పోటీపడతాయి. భారత్‌లో ఫార్ములా-1 రేసింగ్ నిర్వహించాలని 2003లోనే చంద్రబాబు ఆశించారు. కానీ, నిర్వాహకులు సుముఖత చూపించకపోవడంతో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మళ్లీ నేను వాళ్లతో మాట్లాడాను. అయినా ప్రయోజనం లేకపోయింది. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలతో నిర్వహించే ఫార్ములా-ఈ కారు రేసింగ్ నిర్వహించాం.1984లో ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు దిల్లీలో జరిగాయి. వాటి కోసం రూ.70,608 కోట్లు ఖర్చు చేశారు. అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్రభుత్వాలు ఖర్చు చేయడం సర్వసాధారణం. కామన్వెల్త్ క్రీడల కోసం ఒరిజినల్ కాస్ట్ కంటే 100 రెట్లకుపైగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది. దాంతో పోల్చుకుంటే ప్రస్తుతం నిర్వహణ వ్యయం దాదాపు పది.. పదిహేను రెట్లు పెరుగుతుంది. కానీ, ఓ మంచి ఉద్దేశంతో హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహిస్తే.. దానిపై ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోంది. రేసు రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేస్తే.. రేవంత్‌రెడ్డి బ్యాడ్ ఇమేజ్ తెస్తున్నారు.మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి ఏసీబీని పంపే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా? సుంకిశాల ఘటనలో అవినీతి కేసు పెట్టాల్సి వస్తే కృష్ణారెడ్డిపై పెట్టాలి. రూ.80 కోట్లు నష్టం జరిగిందని అధికారులు నివేదిక ఇచ్చారు. అంతమేర ప్రభుత్వానికి నష్టం చేసిన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టే దమ్ముందా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## 18 నుంచి బిసి కమిషన్ బహిరంగ విచారణలు

### కమిషన్ దృష్టికి వచ్చిన అంశాలపై నివేదిక

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో వెనుకబడిన కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు బీసీ కమిషన్ ఈ నెల 18వ తేదీ నుంచి బహిరంగ విచారణలు తిరిగి ప్రారంభించనుంది. తొలుత అక్టోబరులో జారీ చేసిన షెడ్యూలు ప్రకారం అక్టోబరు 28 నుంచి నవంబరు 13 వరకు ఉమ్మడి జిల్లాలు, కమిషన్ కార్యాలయంలో అన్ని వర్గాలతో విచారణలు నిర్వహించాల్సి ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసింది. అయితే, అప్పటికే బీసీ కమిషన్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణలు పూర్తిచేయగా... మిగిలిన జిల్లాల్లో ఈ పక్రియను నిలిపివేసింది. తాజాగా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు విచారణలు నిర్వహించాలని నిర్ణయించింది. బహిరంగ విచారణ సమయంలో కమిషన్ దృష్టికి వచ్చిన వివిధ అంశాలను ప్రభుత్వానికి తెలపనుంది. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించి, తమ వివరాలు నమోదు చేయాలని కమిషన్ కోరింది. నిజామాబాద్ జిల్లాలో గ్రామాభివృద్ధి కమిటీలు బీసీ కులాల వారిని సామాజికంగా బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ కమిషన్ పేర్కొంది. ఆ కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి లేఖ రాయనుంది. బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపైనా చర్యలు తీసుకోవాలని కోరనుంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి గత, ప్రస్తుత కమిషన్లు చేసిన అధ్యయన వివరాలను కొత్తగా ఏర్పాటైన ప్రత్యేక కమిషన్ తెలుసుకుంది.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చెయ్యాలి

- **రాష్ట్ర, ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మల్హర్, నవంబర్ 07(జనంసాక్షి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చెయ్యాలని రాష్ట్ర, ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని కొండంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ ఆఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. విక్రయాల్లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. రైతులు విక్రయాలకు వచ్చేతప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. మన జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు తనిఖీ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, దిగుబడి వివరాలను ధ్రువీకరణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అత్యవసర సమయాల్లో దాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్వో శ్రీనాథ్, డిఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పు ఆ కుటుంబం పాలిట శాపమైంది

- **వేధింపులు తాళలేక గోదావరిలో దూకి తండ్రి, కూతురు మృతి**

**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి) :** చేసిన అప్పు ఓ కుటుంబం పాలిట శాపంగా మారింది. అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ న్యాల్ కల్ రోడ్డులో నివాసం ఉండే వేణు(50) చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య అనురాధ, కూతురు పూర్ణిమ (24) ఉన్నారు. కాగా, వ్యాపార నిమిత్తం స్థానిక వడ్డీ వ్యాపారులు రోషన్, వికాస్ వద్ద రెండేళ్ల కింద రూ.3 లక్షల అప్పు తీసుకున్న వేణు మొత్తానికి వడ్డీతో సహా అసలు చాలావరకు కట్టాడు. అయినా వడ్డీ, చక్రవడ్డీల కింద జమ చేసి ఇంకా అప్పు కట్టాలని లేదంటే భార్యాకూతుళ్లను అందరిలో వివస్త్రలను చేస్తామని బెదిరించారు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తట్టుకోలేక వేణు కుటుంబం బాసర వద్ద గోదావరిలో దూకారు. గమనించిన స్థానిక జాలరులు అనురాధను అతి కష్టం మీద కాపాడారు. వేణు మృతదేహం లభించింది. కూతురు పూర్ణిమ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వాస్తు పిచ్చితో ప్రజాధనం

# దుర్వినియోగం చేస్తారా!


- **ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శలు**


**హైదరాబాద్(జనంసాక్షి):** సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న వాస్తు మార్పులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీన్ టెక్నాలజీ, ఫైర్ సేఫ్టీ నార్మ్స్ తో దేశానికే తలమానికమైన కొత్త సెక్రటేరియట్ నిర్మిస్తే వాస్తు పిచ్చని నాడు రేవంత్ రెడ్డి గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిండు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా సెక్రటేరియట్‌కు పూటకో మార్పు చేస్తున్నాడని ఎద్దేవా చేశాడు. వాస్తు దోషం ఉందని ఒక్క గేట్ మార్పు చేయటానికి రూ.4 కోట్లు ఖర్చు పెడుతున్నారని ఇది కదా అసలు సిసల్కైన కాంగ్రెస్ మార్కు మార్పు అని ఎక్స్ వేదికగా స్పందించారు. ఇకన్నైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని హితవు పలికారు.

## బ్యాడ్మింటన్ అకాడమీకి పీవీ సింధు భూమి పూజ

**అమరావతి, నవంబర్ 7 (జనంసాక్షి) :** విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి గురువారం పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.

## లండన్‌లో ఎమ్మెల్యే తోట థేమ్స్ రివర్ ఫ్రంట్ పర్యవేక్షణ





**జుక్కల్ నవంబరు 7 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యుడు తోట లక్ష్మీ కాంతారావు తెలంగాణ ఎమ్మెల్యేలతో కలిసి లండన్ లో గల థేమ్స్ రివర్ ఫ్రంట్ నూ పర్యవేక్షణ చేశారు. తెలంగాణ ప్రభుత్వం లండన్ లోని థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మాదిరిగానే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గల మూసీ నది పునరుజ్జీవ, సుందరీకరణ ప్రాజెక్టు చేపట్టుచున్న తరుణంలో, లండన్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేలు అక్కడ థేమ్స్ నదిని నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును మరియు వాటి యొక్క విధి విధానాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయడం జరిగింది. అదే తరహాలో హైదరాబాద్ నగరంలో గల మూసీ నదిని కూడా పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి చేయుటకై, తదితర అంశాల గురించి ఎమ్మెల్యేల బృందం చర్చించినట్లు ఎమ్మెల్యే అనుచరులు తెలియజేశారు.

## కులగణన సర్వేలో అంతా పాల్గొనాలి

- **మంత్రి సీతక్క**

**హైదరాబాద్, నవంబర్7 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ప్రారంభమైన కులగణన సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, ఊరూరా ఉత్సాహంగా, ఉద్యమంగా కార్యక్రమం సాగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆకాంక్షించారు.దేశంలో కులగణనకు మొదటి అడుగు తెలంగాణలో పడిందని, దీంతో ప్రజల స్థితిగతులు తెలుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని సీతక్క తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు రాజోలు విద్యార్థులు ఎంపిక



**కురవి, నవంబర్ 07 (జనం సాక్షి):** హైదరాబాద్ లోని కొంపెల్లి సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో ఈ నెల 9, 10 న జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 14 సంవత్సరాల బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల రాజోలు విద్యార్థులు జర్పుల లక్షిత, రాకేష్ లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాశీనాథ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, దామోదర్, మోహన్, సురేష్, బీకు, రవికుమార్, రాజేశ్వరి, కిషన్, వసంత, భవాని, సతీష్, కిరణ్, ప్రకాష్, ప్రభాకర్, శ్రీదేవి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు ప్రతినిధి, నవంబర్ 07(జనంసాక్షి) :** ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటన లో కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించే స్టిక్కర్ల పై ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను నమోదు చేసి, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే చెసి 88, 071 ఇండ్లను గుర్తించి, 902 ఎన్యూమరేషన్ బ్లాక్ లలో 84, 757 ఇండ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించే స్టిక్కర్ల ను 96.24% పూర్తి చేయడం జరిగిందనీ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

# పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు

- **ప్రకాష్ రెడ్డి సన్మాన సభలో మంత్రి శ్రీధర్ బాబు**



**కాటారం రూరల్ నవంబర్ 7 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు వస్తాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం బి ఎల్ ఏం గార్డెన్ లో జరిగే రెడ్డి గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రెడ్డి గాండ్ల కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా చైర్మన్ గా అయిత ప్రకాష్ రెడ్డి ని నియమించడం జరిగిందని, పార్టీ కోసం కష్టపడ్డవారికి గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కోసం త్వరలోనే పరిష్కారం ఉంటుందని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకోని నిరుద్యోగ వున్నా యువకులకు ఉపాధి కల్పన చేస్తామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి , తెప్పల దేవేందర్ రెడ్డి, చల్ల తిరుపతయ్య, చల్ల జక్కి రెడ్డి, సింగల్విండో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



**చెన్నారావుపేట (జనంసాక్షి) :** ఓ సిటీ వరంగల్ లో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)అండర్ 17 ఖోఖో బాల బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 8,9,10 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు.విద్యార్థి కీర్తనను ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని హెచ్ ఎం జయ, ఉపాధ్యాయులు ఎస్ సునీత, పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్,సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర లు అభినందించారు.

## వరంగల్ నగరాన్ని తెలంగాణ రాష్ట్ర

# రెండో రాజధానిగా తీర్చిదిద్దుతాం

- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్**
- **తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా హనుమాన్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం**



**తొర్రూర్ టౌన్, నవంబర్ 7( జనం సాక్షి) :** వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని, ఇందుకు తగిన కార్యాచరణను రూపొందిస్తున్నట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో స్థానిక వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన.. వరంగల్ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ జిల్లాలో పర్యటించిన పొంగులేటి మరోసారి వరంగల్ ను రెండో రాజధానిగా చేస్తామని ప్రస్తావించడంతో ఈ అంశం రాజకీయంగా మరోసారి హాట్ టాపిక్గా మారింది. అదేవిధంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన అనుమానుల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బట్టు నాయక్, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ…"ఏడు లక్షల పంతొమ్మిది కోట్లు అప్పు ఉన్న రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తున్నాం. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సర్వీసు అందిస్తున్నాం. పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బదనాం చేస్తున్నారు. గుడ్డ కాల్చి మీద వేసే పనిలో బావ బామ్మర్దులు ఉన్నారు. తాము చేసిన సర్వేల్లో 6వెయిల ఎకరాల భూమిలో 2100 ఎకరాల భూమికి పింక్ బినామీలకే ఉంది,దానికి కొన్ని లక్షల రూపాయలు రైతు బంధు అక్రమం చేశారు.

అదేవిధంగా నెల రోజుల్లో స్మార్ట్ కార్డు అదే ప్రభుత్వ పథకాలకు అర్హత కార్డు, రేషన్ కార్డు పెన్షన్ కార్డ్ ఆధార్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డు హెల్త్ ఐడి కార్డ్ అన్నింటికీ ఒకటే కార్డ్ స్మార్ట్ కార్డ్. అదేవిధంగా 1,52,000 టెండర్లు పిలిచి 82,000 ఇండ్లు పూర్తి, మొండి గోడలతో దర్శనం ఇది కేసీఆర్ పాలనకు నిదర్శనం ఇదే నా డబుల్ బెడ్ రూమ్ పథకం. రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం నెల రోజుల్లో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేశాం. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్నాం.ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయం. ఇచ్చిన హామీలకు కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నాం.అన్ని వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. దీపావళి తర్వాత బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు.గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకున్నట్టు ఉంది.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.."గత ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా ఇప్పటికీ పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. త్వరలో కూడా నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయి. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద మున్సిపాలిటీగా ఉన్న తొర్రూరు పట్టణానికి మరో 20 కోట్లు రూపాయలు మంజూరు చేసి నియోజకవర్గంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఎన్నికల అప్పుడు మీరు ఎంతో కష్టపడి పని చేశారు అందుకే మేము గెలుపొందాము.

ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు వస్తున్న కారణంగా మేము కష్టపడి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకొని గెలిపిస్తాం. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేసే ప్రజల మనలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి..పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి,కడియం కావ్య, పార్లమెంట్ సభ్యురాలు- వరంగల్,పోరిక బలరాం నాయక్,పార్లమెంట్ సభ్యులు - మహబూబాబాద్,డాక్టర్. జాటోత్ రామచంద్ర నాయక్,శాసన సభ్యులు %ఁ% ప్రభుత్వ విప్ డోర్నకల్,భూక్యా మురళి ముద నాయక్, శాసన సభ్యులు- మహబూబాబాద్, సిరిసిల్ల రాజయ్య.రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్-మహబూబాబాద్,శ్రీభరత్ చందర్ రెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ మహబూబాబాద్,హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
08 నవంబర్ 2024

# అనిల్ బిష్ణోయ్ అసలు రక్షకుడు



మనకు నార్త్ ఇండియా గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గురించి మాత్రమే తెలుసు!నిజానికి అతను వన్యప్రాణి ప్రేమికుడు కాదు! అతను ఒక పక్కా క్రిమినల్, బ్లాక్ మెయిలర్, హంతకుడు, గ్యాంగ్ స్టర్ మాత్రమే! డబ్బు కోసం హత్యలు చేసే సుపారి గ్యాంగ్ అతనిది!నిజానికి అసలు పర్యావరణ ప్రేమికుడు బిష్ణోయ్ సమాజం లో మరొకరు ఉన్నారు. అతని గురించి అందరికీ తెలియాలి, మన దేశప్రజలకు తెలియాలి!ఒక లక్ష్యం కోసం దశాబ్దాలు గా అవిశ్రాంతం గా శ్రమిస్తూ,పని చేస్తున్నవారు సమాజం లో చాలా అరుదుగా ఉంటారు.అనిల్ బిష్ణోయ్!48 ఏండ్ల విద్యావంతుడు, ఒక నికార్సుఅయిన రైతు!ఆవాలు, పత్తి పండించే వాడు! వన్యప్రాణుల ప్రేమికుడు, జంతువులు, ముఖ్యంగా కృష్ణ జింకలు అంటే ఆయనకు చిన్న తనం నుంచే ప్రేమ ఎక్కువ.

**వేటగాళ్లు అంటే అనిల్‌కు కోపం**

విరామ సమయాల్లో తమ ప్రయోజనం కోసం జంతువులను చంపడం సరిఅయింది కాదు,కాని అలాంటి వేటగాళ్ల ను అనేక మందిని అనిల్ చూసాడు. హనుమాన్ గడ్, శ్రీగంగా నగర్ లో జంతువులను రక్షించే మిషన్ ను ప్రారంభించడానికి తనకు అదే ప్రేరణ అంటాడు అనిల్! అనిల్ బిష్ణోయ్ కమ్యూనిటీ కి చెందిన వాడు, ఈ కమ్యూనిటీ వారి గురువు అయిన భగవాన్ జాంబెశ్వర్ యొక్క పునర్జన్మ ను నమ్ముతుంది.జాంబెశ్వర్ వన్య ప్రాణుల రక్షణ మీద బోధనలు చేసే వాడు! అడవిని, వన్యప్రాణుల రక్షణ ద్వారా నే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని ఆయన చెప్పేవారు! ఆ బోధనల ప్రభావం బిష్ణోయ్ కమ్యూనిటీ పైన ఎక్కువ ఉంటుంది. వీరు కృష్ణ జింకను పవిత్రంగా పరిగనణిస్తారు. వాటిని రక్షించడానికి ఎలాంటి త్యాగానికైనా సిద్ధం అవుతారు. వారు ప్రతి జీవికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఈ నేల మీద ఉందని నమ్ముతారు.ముందు ఈ విషయాలన్నీ





ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

తెలుసు కున్న అనిల్ బిష్ణోయ్ వాటి పరిరక్షణ కోసమే బతుకుతున్నాడు, అంటే అతిశయోక్తి కాదు.

**లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ స్టర్ మాత్రమే**

అందుకే బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ మీద ఇదే ప్రాంతంలో జింకను చంపిన కేసు నమోదు అయ్యింది.ఇప్పుడు ఇది ఆయన ప్రాణాలకు ముప్పు గా మారింది!లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలు, అంతకు ముందు సల్మాన్ దోస్త్ మాజీ మంత్రి బాబా సిద్ధికి హత్య నేపథ్యంలో ముంబై లో పరిస్థితి ఉద్రిక్తం గా ఉన్నది. మూడు కోట్లు, ఐదు కోట్లు కావాలని సల్మాన్ కు చీటిలు రావడం, ఇదంతా ఒక ఎత్తు కాగా, ప్రస్తుతం జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ నిజానికి ఒక గ్యాంగ్ స్టర్ తప్ప మిగతా సీన్లు ఏవి లేవు!బిష్ణోయ్ సమాజానికి చెందిన వారు సల్మాన్ ను తమ మందిర్ కు వచ్చి క్షమాపణ కోరుమన్నారు.దీనిని ఆసరా చేసుకుని లారెన్స్ గ్యాంగ్ సీన్ లు క్రియేట్ చేస్తున్నది.లారెన్స్ కు కూడ చంపేస్తామనే హెచ్చరికలు ఉన్నాయి.అతని చరిత్ర అంతా క్రైమ్ మయమే! లా పూర్తి చేసిన లారెన్స్ సెటిల్మెంట్ లు చేయడం, డబ్బులు వసూలు చేయడం, దాడులు, హత్యలు, మొత్తంగా గ్యాంగ్ వార్ లలో నిమగ్నం అయిపోయాడు! అతనికి సమాజ సేవ చేసిన చరిత్ర లేదు. కళాశాల ఎన్నికల్లో తనని ఓడించిన వ్యక్తి హత్య, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో లారెన్స్ గెలుపు, ఇదీ ఆయన విద్యార్థి గా ఉన్నప్పుడు చరిత్ర తప్ప వేరే చరిత్ర లేదు. ఇక జాతీయ మీడియా అసలు మనిషి అనిల్ ను వదిలేసి లారెన్స్ ను హీరో చేసే పనిలో పడింది.

**అనిల్ చిన్ననాటి నుంచే వన్యప్రేమికుడు**

రాజస్థాన్ రాష్ట్రం లోని హనుమాన్ గడ్ జిల్లా శ్రీగంగా నగర్ కు చెందిన అనిల్ చిన్న నాటి నుంచే జింకల వేటగాండ్ల పట్ల కోపంగా ఉండే వాడు!వారిని పోలీస్ లకు పట్టించేవాడు, సాక్ష్యం చెప్పి వారికి శిక్షలు పడే విధంగా చూసేవాడు!30 ఏండ్లుగా ఈ సంరక్షకుడు 10 వేల కృష్ణ జింకలను వేటగాండ్ల ఉచ్చు నుంచి కాపాడాడు!ఇందు కోసం తన జీవితాన్ని అంకితం చేసాడు అనిల్, గత మూడు దశాబ్దాలుగా జింకల రక్షణ కోసం ప్రచారం చేయడమే కాదు,వాటి సహజ అవాసాల నష్టం మరియు వేట కారణంగా 50 పంచాయతీ లలో వేటగాళ్ల దుష్చర్య మీద ప్రచార కార్యక్రమం చేపట్టాడు. గ్రామం నుంచి రెండు లక్షల



రూపాయలు అందరి వద్ద చందా ప్రోగు చేసి, తన వద్ద ఉన్న కొంత డబ్బును ప్రోగు చేసి కృష్ణ జింకల అవసరాలను తీర్చడానికి 60 కి పైగా చిన్న మరియు మధ్య తరహా నీటి వనరులను ఏర్పాటు చేసాడు. వాటికీ గాయాలు అయినపుడు చికిత్స ఏర్పాట్లు కూడ చేసాడు.1990 లో సూరత్ గడ్ లో కళాశాల చదువు చదువుతున్న కాలం లోనే అటవీ రక్షణ,వన్య ప్రాణుల రక్షణ మీద జరిగిన ఒక సదస్సు లో అనిల్ పాల్గొన్నాడు.

ఈ సదస్సు తన జీవిత తత్వశాస్త్రంను పునరాలోచించుకునే విధంగా చేసింది. నా మనస్సు పై చాలా ప్రభావాన్ని చూపింది అంటాడు అనిల్!బిఏ,బిఈడీ చదువు పూర్తి కాగానే గ్రామానికి వచ్చి వ్యవసాయం చేయడం మొదలు పెట్టాడు. రాజస్థాన్ లోని 12 జిల్లాలలో 3,000 మంది వివిధ ఉద్యోగాలు చేసుకునే వారితో కలిసి వన్యప్రాణ రక్షణ మీద, శాంతి ర్యాలీలు, సమావేశాలు పెట్టడం మొదలు పెట్టాడు. ఇప్పటి దాకా వేటగాళ్ల మీద 200లకు పైగా కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో 30కేసులు ముగింపు దశకు చేరాయి.కొందరికి జుర్మానాలు పడ్డాయి.అనిల్ బిష్ణోయ్ ఒక నిజాయితీ గల వన్యప్రాణి ప్రేమికుడు! అనిల్ బిష్ణోయ్ తుంహే సలాం!రాజస్థాన్ పర్యావరణ్ గౌరవ్ అవార్డు కూడ ప్రభుత్వం అనిల్ బిష్ణోయ్ కి ఇచ్చి గౌరవించింది! అనిల్ గురించి తెలియకుంటే మరెవరి గురించి తెలియనట్టే లెక్క.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!

ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్ లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్ లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్ లోని మరో హోటల్ లో చికెన్ మండీ తిన్న పలువురు తీవ్ర కడుపు, తల నొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసి వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్ ను మూసి వేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్పా ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**కల్తీ ఇలా..**

హోటళ్లు, ఫుట్ పాత్ లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనెలు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు.

**తీవ్ర అనారోగ్యం బారిన..**

కలుషిత ఆహారం కారణంగా ప్రతి రోజు ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయిదాటి ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్కుతాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.

**తనిఖీలు నిర్వహిస్తున్నా..**

గత కొన్ని నెలలుగా హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు.



వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

**కఠిన శిక్షలు అమలైతేనే ఫలితం**

వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీదే లెక్కపెట్టొచ్చు. అయితే పూర్తి స్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్ లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

**ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలనిస్తాయా!**

కల్తీ ఆహారానికి సంపంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోజీన్ తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీజ్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. అంతేకాకుండా హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



ఫిరోజ్ ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

# భారత్‌పై ట్రంప్ ప్రభావం.?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఉత్కంఠ పోరుకు తెరపడింది. అమెరికా ఓటర్లు ట్రంప్ కే జై కొట్టారు.ప్రత్యర్థి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలహరిస్ కు మధ్య జరిగిన ఉత్కంఠంగా నువ్వా నేనా అన్నట్లు సాగినటువంటి పోరులో ట్రంపు కు 292 స్థానాలు కమలహారీస్ కు 224 స్థానాలు దక్కాయి.538 ఎలక్ట్రోలక్ కాలేజీ ఓట్లకు గాను అధ్యక్ష పదవిని చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 270ఉంటే చాలు దాన్ని సునాయాసంగా ట్రంప్ దాటేసి 292 చోట్ల విజయాన్ని నమోదు చేసుకున్నారు.ఎవరు ఊహించని విధంగా విజయం సాధించి,అరుదైన రికార్డును సాధించారు.మొదట అమెరికా అధ్యక్షుడిగా పనిచేసి,తదుపరి ఎన్నికల్లో ఓడిపోయి అనంతరం మరో పర్యాయం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం.విజయానికి వివాదాలు అడ్డు కాదని మరొకసారి రుజువు చేశారు ట్రంప్.1884 ఎన్నికల్లో క్లీవ్ లాండ్ గెలిచి తొలిసారి అధ్యక్ష పీఠం ఎక్కారు.ఆ తర్వాత నాలుగేళ్లకు 1888 లో పోటీ చేసి ఓడారు.మళ్లీ 1892 లో మూడోసారి పోటీ చేసే ఆయన విజయం సాధించి రెండోసారి శ్వేత సౌదంలోకి అడుగు పెట్టారు.అలాగే 2016 ఎన్నికల్లో ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడు అయ్యారు.రెండోసారి 2021 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు.తాజాగా కమలహారీసును ఓడించి భారీ మెజారిటీ దక్కించుకొని 2024 లో మరోసారి అధ్యక్ష పీఠం అధిష్టించారు.అమెరికా రాజకీయాల్లో మహిళల స్థానము ప్రశ్నార్థకంగానే మారింది.హిల్లరి క్లింటన్ నిరాదరించిన తరహా లోనే కమలహారీస్ ను కూడా అమెరికా పౌరులు తిరస్కరించారు.చట్టాలు ఉల్లంఘించారని,పలువురు మహిళలతో వివాహేతర సంబంధాలు కూడా పెట్టుకున్నారని,ఓటమిని అంగీకరించకుండా ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారనేటువంటి ఆరోపణలు కూడా ఉన్నాయి.ఇన్ని వివాదాలున్న కూడా మొక్కవోని దీక్షతో కేసులు వెంటాడుతున్న, ప్రచారంలో హత్యాయత్నాలు జరిగిన కూడా వ్యూహాత్మకంగా ముందుకు సాగి, గమ్యాన్ని ముద్దాడాడు.ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఎక్కువగా స్వింగ్ రాష్ట్రాలపైనే ఆధారపడింది.కీలకమైనటువంటి స్వింగ్ రాష్ట్రాల్లో అనూహ్యంగా ఈసారి ట్రంప్ కే మద్దతు తెలుపగా,ఎన్నికల్లో విజయం సాధించి అధ్యక్ష పదవిని తిరిగి పొందినటువంటి ట్రంప్ అంతర్జాతీయ రాజకీయాల పైన ప్రభావం చూపగలరు.ఎందుకనగా మొదటి నుండి అక్రమ వలసలను గట్టిగా వ్యతిరేకిస్తూ, మేక్ ఇన్ అమెరికా విధానాలను సమర్థించేటువంటి వ్యక్తి డోనాల్డ్ ట్రంప్.అంతేకాకుండా విదేశీయులు అమెరికాల నుండి ఉద్యోగాలు తీసుకుంటున్నారు అనే అంశాన్ని ప్రచారహస్తంగా వినియోగించుకోవడం వల్ల యువతపై అది ప్రభావం చూపింది.యువ ఓటర్లు అందుకే ట్రంప్ కు మద్దతు పలికారు.ఇలా వలసలపై కఠినమైనటువంటి నిర్ణయాలను తీసుకుంటాడని, అభివృద్ధి,ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేటువంటి మేధస్సు కలిగినటువంటి వ్యక్తిగా ఓటర్లు నమ్మారు కాబట్టే అంత మెజారిటీని ఇచ్చారు.26 లక్షల దాకా ఇండియన్ ఓటర్లలో మెజారిటీ ఓటర్లు ట్రంప్ కే ఓట్లు వేశారని చెప్పవచ్చు.రష్యా ఉక్రెయిన్ యుద్ధం గాజాపై,13 నెలలుగా ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం,ఇరాన్,లెవనాన్ మీద ఇజ్రాయిల్, ఇజ్రాయిల్ మీద పరస్పర దాడులు ఈ విషయంలో ట్రంప్ ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి.అమెరికాలో పెరిగినటువంటి ధరలు,ఆర్థిక పరిస్థితి కొంత దెబ్బతినడం, నిరుద్యోగం పైన ట్రంప్ ప్రచారం నిర్వహించి సక్సెస్ అయ్యారు. అమెరికాలో ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని 62 శాతం మంది ప్రజలు విశ్వసించారు.అధికారపక్షం పైన వ్యతిరేకత తీవ్రంగా ఏర్పడిన నేపథ్యంలో దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు ట్రంప్ కు లభించాయి. కమలహారి 47 శాతం వద్ద ఆగిపోయారు. ఇలా మరోసారి 47వ అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎలాంటి సంస్కరణలు చేస్తారు, అంతర్జాతీయ పరిస్థితులపై ఏ విధంగా స్పందిస్తాడు అనేది వేచి చూడాలి.మన దేశం పైన కూడా ట్రంపు ప్రభావం ఎలా ఉంటుంది. భారత్,అమెరికాల మధ్య దౌత్యపరమైనటువంటి సంబంధాలకు ఎలాంటి అంతరాయం లేకున్నా కూడా వాణిజ్య,పారిశ్రామిక రంగాలపైన ప్రభావం చూపే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ అనే పరిశోధన సంస్థ విశ్లేషించింది.భారత ఎగుమతులపై పరస్పర సుంకాల ప్రభావంతో పాటు,ఆటోమొబైల్స్ వైన్స్,వస్త్రాలు,ఫార్మసిటికల్స్ వంటి భారతీయ ఎగుమతుల పైన కూడా ట్రంప్ ప్రభావం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే కాకుండా వీసా నిబంధనలను ప్రతిష్ట చేస్తూ,కఠిన నిర్ణయాలు తీసుకునేటువంటి అవకాశం కూడా ఉంది.దీంతో భారత్ లో ఉన్నటువంటి ఐటీ ప్రొఫెషనల్స్ కు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందనేటువంటి విషయాన్ని కూడా చెప్పవచ్చు.ఇదిలా ఉంటే చైనా తో ట్రంప్ కున్నటువంటి విభేదాలు కారణంగా భారత్ కు మేలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.అమెరికా అధ్యక్షుడుగా జనవరి 20వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్న ట్రంప్ ముందు అనేక సవాళ్లు కూడా ఉన్నాయి.అమెరికా జాతీయలకు విద్య, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి గతంలో ట్రంప్ ప్రభుత్వం వీసాల జారీలో కూడా కఠినంగా వ్యవహరించింది.ప్రస్తుతం ఇండియన్ ఓటర్లు ఎక్కువగా మద్దతు నిలిచారు కాబట్టి వారిపట్ల సానుకూలంగా వ్యవహరిస్తారనే నమ్మకం ఉంది. భవిష్యత్తులో ఎలా ఉంటుందో వేచి చూడాలి.

డాక్టర్ మోటె చిరంజీవి
సామాజిక వేత్త,విశ్లేషకులు
సెల్ : 9949194327



# మీ ప్రోగ్రామ్స్ డిజైనర్‌కు మొక్కాలె సార్

పొజిషన్ తో నిమిత్తం లేకుండా కేటీఆర్ నాయకత్వంపై నిరంతరం భారీ అంచనాలు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి తీరుతెన్నులకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో అంతకు తక్కువ కాకుండా కేటీఆర్ శైలికీ అంతే ప్రాముఖ్యత ఉంటుంది. యూత్ ఐకాన్‌గా ఇద్దరినీ చూస్తోంది తెలంగాణ సమాజం. ఆరోపణలు, విమర్శలు, సవాళ్లు ఎపుడూ ఉండేవే. కానీ ఏ ఈవెంట్ అయినా, ఏ కార్యకలాపాలైనా గౌరవాన్ని ఇనుమడింపజేయాలి. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ మౌనంగా, స్తబ్దుగా ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పక్షాన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులదే వర్తమానంలో కీ రోల్. దరిమిలా మెయిన్ అపోజిషన్ పరంగా కేటీఆర్ తెలంగాణ రాజకీయ తెరపై బాగా ఫోకస్ అవుతున్నారు.

కేటీఆర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన టాలెంట్ కు ఆబాల గోపాలం ఫిదా. అన్ కండిషనల్ గా ఎందరినో తన అభిమానులుగా సొంతం చేసుకున్న స్పార్క్ లీడర్. దునియా మొత్తంలో ఉన్న తెలంగాణ వారు, తెలుగు వారు కేటీఆర్ ప్రజా జీవితానికి ముచ్చట పడతారు. సందర్భానుసారం స్వేచ్ఛగా విభేదించగల ఈ వ్యాసకర్తకూ వ్యక్తిగతంగా కేటీఆర్ లీడర్‌షిప్ పై ఎంతో ఆసక్తి! కోట్లాది మంది మనసుల్లో అయాచితంగా నాటుకుపోయిన కేటీఆర్ ఈవెంట్స్ ఈ మధ్య ఎందుకో పేలవంగా ఉంటున్నాయి. ఇంకా చెప్పాలంటే అసంబద్ధంగా నమోదు అవుతున్నాయి. అసలే అటువైపు ముఖ్యమంత్రి అగ్గిబరాటా! రాజకీయాల్లో సాత్వికులు కానే కాదు. తమలపాకుతో కొడతా అంటే, తలుపు చెక్కతో కొడతా అనే రివర్స్ బాపతు రేవంత్ రెడ్డి. మరోవంక ఏవో కేసులు పొంచి ఉన్నాయి. ప్రభుత్వ కదలికలు గంభీరాన్ని సంతరించుకున్నాయి. బ్యాడ్ సిగ్నల్స్ ఆవరిస్తున్నాయి. ప్రపంచ శాంతిపై బాంబులు పడుతున్న కాలంలో పొంగులేటి వారి బాంబుల పదజాలం ఏమాత్రం చప్పట్లు కొట్టేలా లేకపోయినా.. కేసు/కేసుల్లో కేటీఆర్ వంటి నేతలను ఫిక్స్ చేసే పనిలో కాంగ్రెస్ సర్కారు పడినట్లు విదితం అవుతోంది. మరి ఇటువంటి స్థితిగతుల నడుమ కేటీఆర్ కార్యక్రమాలు ఇంకెంత తీక్షణంగా, మెచ్చేవిగా ఉండాలి?

**పస్తులపై ఉపన్యాసాలు.. ప్యారడైజ్ బిర్యానీ విందులు?**

కార్యక్రమాలు రూపొందించుకోవడంలో స్వీయ నిర్ణయాలే అయితే చేసేదేమీ లేదు. ఇంకెవరినీ అనేది ఉండదు. కానీ ఈవెంట్స్ రూపకర్తలు (డిజైనర్లు)ఉంటే గనుక వారికి మొక్కాలి. ఎవరైనా మార్గదర్శనం చేస్తున్నప్పుడు సెల్ఫ్ చెక్ ఉండితీరాలి. ఈ నవంబర్ 5న రాహుల్ గాంధీ హైదరాబాద్ రాక రోజు బీఆర్ఎస్ షార్ప్ యాక్టివిటీస్ కోసం బాగానే తండ్లాడింది. కానీ ప్రాక్టికాలిటీలో డొల్లతనం బహిర్గతమైంది. ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్ ఆటో డ్రైవర్ల దయనీయ పరిస్థితిపై చలించారు. ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. వారు పస్తులు



ఉంటున్నారని తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ లోని ఫేమస్ బిర్యానీ హోటల్ కు తమ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి వెళ్లారు. బిర్యానీ వగైరా తిన్నారు. ఏ నోటనైతే ఆటో డ్రైవర్ల పస్తుల గురించి మాట్లాడారో అదే నోట లీడర్లు ఆరగించారు. ఇక్కడ వారు తినడం గురించి చర్చించే హక్కు కాలమిస్టుగా నాకు లేదు. కానీ ఎందరో ప్రజలు ఆశలు పెట్టుకున్న రాష్ట్ర కీలక నేత సమయం, సందర్భం, నేపథ్యాన్ని విస్మరించడంపైనే స్వచ్ఛమైన బాధ. అదే బిర్యానీ ఇందిరా పార్క్ వద్దకే తెప్పించి..ఆటో డ్రైవర్లతో సహపంక్తి భోజనం/విందు చేసుకుంటే తాను ఇచ్చిన పస్తుల సందేశానికి వన్నె వచ్చేదేమో. అటునుంచి అటు బిర్యానీ సెంటర్ కు వెళ్ళడంతో ఆటో డ్రైవర్ల ఆకలి మంటలపై తన ప్రసంగంలోని సీరియస్ నెస్ తగ్గింది. అసంబద్ధత తాండవించింది. న్యూస్ చానల్స్ లో విషాద దృశ్యాలు చూపిన మరుక్షణమే.. వినోద, విలాస సన్నివేశాలు చూపించిన చందమైంది. ప్రగతి భవన్ లో జగన్ భోజనం, తిరుపతిలో కేసీఆర్ కు రోజా ఆతిథ్యం గురించి వ్యాఖ్యానాలు చరిత్రలో నిలిచిపోయినట్లు.. మొన్నటి మహాధర్నా లో పస్తుల ఉపన్యాసం అనంతరం బిర్యానీ హోటల్ లో రుచి చూడటం నిలిచిపోకుంటే చాలు! మనసు “తలపు”లు తెరిస్తే మరోలా ఉండేది..

రాహుల్ గాంధీ వస్తున్నారు కాబట్టి ఏవో నిరసనలు చేయాలి. ముఖ్యమంత్రిని ఇరుకున పెట్టాలనే ధ్యాసలో పడి ఆ రోజు దాదాపు ఆసాంతం విస్తుగొలిపారు. తాను విజయోత్సవాలకు వస్తే అలా చేసినా అతికేది. లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ వచ్చిన సందర్భాన్ని సున్నితంగా, నిర్మాణాత్మకంగా చూడడంలో బీఆర్ఎస్ లీడర్లు విఫలమయ్యారు. రాహుల్ గాంధీ పర్యటన సందర్భాన్ని సంయమనంతో తరచి చూస్తే..మనసు “తలపు”లు మరోలా తెరుచుకునేవి. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన వనరుల పంపకాలు, బలహీన వర్గాల భాగస్వామ్యం కోసం దేశంలోనే సరికొత్త అధ్యాయానికి, విప్లవాత్మక మార్పుల కోసం కుల గణనపై సంప్రదింపులకు రాహుల్ వచ్చారు. అటువంటి తరుణంలో తగిన కార్యాచరణ పాటిస్తే బాగుండేది. ఓ వైపు బావమరిది దావత్ వివాదం పచ్చిగానే ఉన్నది. నిజానికి ఆ విషయంలో పాలకుల హుందాతనంపై భిన్నాభిప్రాయాలు పోటెత్తాయి. రాజ్ పాకాల కేటీఆర్ బావమరిది అయినందునే కంట్లో పెట్టుకున్నారన్న సపోర్ట్ ఒపీనియన్స్ ఒడిసి పట్టుకోవాల్సినది పోయి.. సికింద్రాబాద్ లో అసందర్భ బిర్యానీ విందుతో సంఘీభావాన్ని పోగొట్టుకున్నారు. వివాదాల సుడిలోకి నెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుల డిజైన్ ఎఫెక్ట్స్‌పై ఉత్కంఠ ఎలాగూ నెలకొంది. కనీసం ప్రొగ్రామ్స్ డిజైన్ అయినా సరిగా ఉండాలి. ఇక్కడ ఒక వాక్యం. సద్విమర్శలకు గ్లామర్ ఉండదు. కానీ అంతకంటే అందం, ప్యూరిటీ, అభిమానంపై ష్యూరిటీ మాత్రం ఉంటుంది. సద్విమర్శలను సార్ సహించరు. అసలు జీర్ణం చేసుకోరు. అయినా సరే తన నాయకత్వంపై గల పర్సనల్ అభిమానమే ఈ అక్షర వ్యక్తీకరణ.



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్, 9440850384



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే

## అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

**కొల్చారం నవంబర్ 07 (జనంసాక్షి)**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రంగంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో వై.మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగే రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వం సీజన్ ప్రారంభానికి ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వింటా వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించింది అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో ఆలస్యం చేయడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకోవాల్సిన సన్న రకం దొడ్డు రకం దాన్యాలను ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అన్ని రకాల ధాన్యాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందజేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యం మిల్లులకు తరలించేలా అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్లు విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ రమేష్, కాశీనాథ్, సంతోష్ రావు, రవితేజ రెడ్డి, ఎల్లేశం, ఆంజనేయులు, రవీందర్, మోతుకు మల్లేశం, కటేశం, రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం డైరెక్టర్లు సాయిలు, జీవన్, ఎలుక గంగులు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## సంగంబండ, బూత్పూర్ రిజర్వాయర్లలో చేప పిల్లల విడుదల

## మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**మక్తల్ నవంబర్ 07 (జనంసాక్షి)**

మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా మత్స్యకారులకు అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. నియోజవర్గ పరిధిలోని సంగబండ భూత్పూర్ రిజర్వాయర్లలో సుమారు పది లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పూర్తిగా నాణ్యమైన చేప పిల్లలను రిజర్వాయర్లు చెరువులలో విడుదల చేయడం జరుగుతుందని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో చేప పిల్లల పంపిణీ చేసిన వారికి దాదాపు 97 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, చాప పిల్లలు రొయ్యలు తదితర వాటి పెంపకానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు ఏడి రెహమాన్, జిల్లా మత్స్య సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, మాజీ చీఫ్ ప్రమోటర్ కొళ్ల వెంకటేశ్ లను సంఘం నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంగంబండ రిజర్వాయర్ మత్స్య సంఘం అధ్యక్షుడు తిప్పన్న, భూత్పూర్ రిజర్వాయర్ మత్స్య సంఘం అధ్యక్షుడు ఆనంద్ శేఖర్, డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రూ:75 లక్షల ఎఫ్డీఆర్ నిధులు..!


- 5 ప్రమాదకర కల్వర్టులకు మరమ్మత్తులు
- పనులను పరిశీలించిన డీఈ శ్రీనివాస్

**న్యాల్ కల్, నవంబర్ 7, (జనం సాక్షి) :**

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్, రాయికోడ్ మండలాల పరిధిలో గల అత్యంత పెను ప్రమాదకరంగా మారిన కల్వర్టుల నిర్మాణ పనులు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గురువారం జహీరాబాద్ డివిజన్ డీఈ శ్రీనివాస్ కల్వర్టుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన, నాణ్యతగా పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానిక అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. ఈ ఏడాది వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు తోడు చినిగేపల్లి ప్రాజెక్టు వరద ఉధృతితో మండలంలోని రాఘవపూర్, మాటూర్-కుసునూర్ గ్రామాల శివారులోని పలు కల్వర్టులు వరద ఉధృతితో శిథిలమై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. 5 కల్వర్టులు పూర్తిగా శిథిలమవడంతో అప్పట్లో "జనం సాక్షి" ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. కథనాన్ని స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు శిథిలమైన కల్వర్టులను పరిశీలించి వెంటనే అటువైపుగా రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. తాజాగా ప్రత్యేకంగా ఎఫ్డిఆర్ నిధులు రూ:75 లక్షలు మంజూరు చేసి విడుదల చేయడంతో శిథిలమైన కలవట్లకు తిరిగి నిర్మాణం చేపట్టేందుకు పనులు చక చకా కొనసాగుతున్నాయి.

# ధాన్యం కొనుగోలులో సమస్యలు లేకుండా చూడాలి

**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 7(జనంసాక్షి):**



కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించి, సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న వ్యవస్థలను, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిక్షించి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ పంటను రాసులుగా పోసి ఉంచిన తీరును పరిక్షించి, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం అనేది పంట నాణ్యతను నిర్ధారించడంలో కీలకంగా ఉంటుంది, కాబట్టి అది అనుకూలంగా ఉందా లేదా అన్న అంశంపై తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సారి సన్నరకం, దొడ్డురకం వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు.

# హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- బుడగ జంగాల కాలనీకి అవసరమైన రోడ్లు మంజూరు
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హుస్నాబాద్ నవంబర్ 07 (జనంసాక్షి):**

హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో 3,4,5,18 వార్డుల్లో ఒక్కో వార్డుకు 50లక్షల చొప్పున 2 కోట్ల రూపాయలతో రోడ్లు ,మురుగు కాలువల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్‌లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ, అంబేద్కర్ ,నాగరం, కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నా మన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో, మార్కెట్, లైబ్రరీ, మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ, 150 పడకల ఆసుపత్రి, సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి, మహాసముద్రం గండి అభివృద్ధి, ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది. స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకో వడానికి ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి గారిని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. హుస్నా బాద్‌లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకు న్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ ఎండీ తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజంలో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకో వడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్‌తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేకి ప్రజలంతా సహకరించాలని కోరారు.

### కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ

హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్, మరియు ఓవర్ అల్ వర్క్ వార్ ఫుట్టింగ్‌లో పూర్తి చేసి ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మంచి సంకల్పంతో పని చేస్తున్నారన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో పగడ్బందీగా చేపట్టామనీ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత, సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా ఆడిటోరియాన్ని మినీ రవీంద్ర భారతిగా నిర్మాణం

- రోడ్లు, భూగర్భ డ్రైనేజీనిర్మాణానికి నిధులు కేటాయించాలి
- ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించిన కార్పొరేటర్
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం రేవంత్



**ఎల్బీనగర్, నవంబర్ 7 (జనంసాక్షి)**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడానికి కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలసి వినతి పత్రం సమర్పించారు. తన డివిజన్ పరిధిలోని ప్రధానంగా ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు వనస్థలిపురం డివిజన్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా హామీలకే పరిమితమై ప్రధాన సమస్యగా మిగిలిన హుడా ఓపెన్ ఆడిటోరియంలో మినీ రవీంద్ర భారతిని నిర్మించాలని ముఖ్యమంత్రికి కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మినీ రవీంద్ర భారతి నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు అన్ని విధాల ఉపయోగ పడుతుందని ముఖ్యమంత్రికి వివరించినట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. అంతే కాకుండా డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల నిర్మాణంతో పాటు ప్రతీ కాలనీకి భూగర్భ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపట్టడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి అందజేసిన వినతి పత్రంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తాము తెలిపిన సమస్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులకు తాను ఇచ్చిన వినతి పత్రాన్ని అందజేసి వెంటనే నిధులు కేటాయించి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తమ సమస్యలపై స్పందించి వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనస్థలిపురం డివిజన్ ప్రజల నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.



# నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి

**జోగిపేట నవంబర్07( జనం సాక్షి):**

అందోల్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం నాడు పరిశీలించారు. నర్సింగ్ కళాశాల కోసం ఏర్పాటు చేస్తున్న భవనాన్ని కస్తూర్బా గురుకుల పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు సంబంధించిన సమస్యలను ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి మైనర్ రిపేర్లు చేయించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే కస్తూర్బా, గురుకుల పాఠశాలలో తరగతులను డిజిటలైజేషన్ గా మార్చాలని ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట అందోల్ ఆర్డిఓ పాండు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఐస్ క్రీమ్ పుల్లలతో అసెంబ్లీ నమూనా

- అద్భుత ప్రతిభ కనపరిచిన చిత్రకారుడు అశోక్
- ఫౌంటిన్‌తో కాగితాలపై బొమ్మలు గీసిన అభిమాని
- సీఎం రేవంత్ రెడ్డికి స్పెషల్ బర్త్ డే గ్రీటింగ్






**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7(జనం సాక్షి):**



అభిమానం ఆకాశమంత ఉన్నప్పటికి ఆధారణ కొండంత మాత్రమే...ఓ సూక్ష్మ చిత్ర కళాకారుడు తన అభిమాన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రెడ్డికి అరుదైన గిఫ్ట్ తయారు చేశాడు. మొదటిసారిగా సీఎంం రేవంత్ శుక్రవారం నేడు 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తన కళా నైపుణ్యంతో అలోచన హవా భావాలతో అందర్నీ ఆకట్టుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డికికి స్పెషల్ బర్త్ డే గ్రీటింగ్స్‌నీ తయారు చేసిన ఓ యువ చిత్రకారుడు.. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డా. సున్నపు అశోక్ చిత్రకళ సూక్ష్మ చిత్ర కళలలో మంచి నేర్పరి తన కళ నైపుణ్యంతో నేడు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తను వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. సీఎంపై ఆయనకున్న అభిమానాన్ని ప్రత్యేకరీతిలో ప్రదర్శించారు. ఐస్ క్రీమ్ పుల్లలను ఉపయోగించి రోజుకు గంట చొప్పున మొత్తం 40 రోజుల వ్యవధిలో అసెంబ్లీ కళాకృతిని తయారుచేసి అబ్బురపరచాడు. తన అభిమాన నాయకుడికి బర్త్ డే కానుకగా ఈ అసెంబ్లీ నమోనా తయారు చేసినట్లు అశోక్ చెప్పారు. సమయాన్ని సైతం మరచిపోయి ఎంతో ఓపికతో పలు రూపలలో సీఎం చిత్రాలను గీసి ప్రత్యేకంగా తీర్చిదిద్ది తన అభిమాన నాయకుడి విలక్షణతను ఘనంగా చాటిచెప్పారు. 'కొడంగల్‌లో మొదటి సారిగా ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాటి నుండే అశోక్ రేవంత్ రెడ్డికి వీరాభిమాని నేడు సీఎం హోదాలో మొదటి బర్త్ డే సందర్భంగా సంథింగ్ స్పెషల్గా పలు రకాల సీఎం బొమ్మలను గీసి ఈ అసెంబ్లీ కళాకృతిని తయారు చేసినట్లు అశోక్ తెలిపారు. తనకు అవకాశం ఇస్తే తన ప్రతిభను సీఎంకు వివరించి తను తయారుచేసిన బర్త్ డే గిఫ్ట్ ను అందజేస్తానని అన్నారు. చిత్ర కళాకారుడు అశోక్ కోరికను అధికారులు ప్రజా ప్రతినిధులు మన్నించి సీఎం రేవంత్ రెడ్డిని కలిసే భాగ్యాన్ని కల్పిస్తారని అందరం ఆశిద్దాం.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేనట్లేనా..!

- ఇప్పటికీ ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు
- మార్కెట్లో తక్కువ ధరకు అమ్మే సి నష్టపోతున్న రైతులు
- అంగట్లో దళారులదే రాజ్యం

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 7 (జనంసాక్షి) :**



రేయింబవళ్లు కష్టపడి పని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పాయే. అంగట్లో దళారుల రాజ్యమాయే. రైతు కు గిట్టుబాటు ధర కోసం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల జాడ లేకపాయే. అప్పుడు ఇప్పుడు అంటూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపాయే. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అంగట్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. మొక్కజొన్నలు కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా కేంద్ర వ్యాప్తంగా ఈ ఏడాది మొక్కజొన్న కొలువలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. ఫలితంగా మధ్య దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న పంట కొనుగోలు కోసం ప్రభుత్వం క్వింటాల్ కు 2225 రూపాయల కనీస మద్దతు ధరగా ప్రకటించింది. ప్రతి ఏడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను మార్క్ ఫీడ్ సిసిఐ ద్వారా స్వయం సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసింది. ఏడాది మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి సీసీఐ మార్క్ ఫీడ్ సంస్థలు ముందుకు రాలేదు. వికారాబాద్ జిల్లాలో కుల్కచర్ల తాండూర్ మోమిన్ పేట మండలాలలో మూడు రైతు ఉత్పత్తి సంస్థలు ఉన్నాయి. వాటిలో స్వయం సహకార సంఘాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఈ రైతు ఉత్పత్తి సంస్థల ద్వారా ప్రతి ఏడాది పెసర్లు మినుములు కందులు పత్తి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసి మార్క్ ఫీడ్ సి సి ఐ సంస్థలకు పంపిస్తుంది. అయితే ఈ ఏడాది వరి పత్తి పంట కొనుగోలు కేంద్రం తప్ప మిగతా ఏ కొనుగోలు కేంద్రాలు అధికారులు ప్రారంభించలేదు. దీంతో అంగట్లో రైతులు పంటలను అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి మండలంలో జరిగే వారసంతలో కనీసం నాలుగైదు చోట్ల మధ్య దళారులు కాంటలు వేసుకొని తక్కువ ధరకు లారీలకొద్ది రైతుల నుంచి పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలు పంటలను కొనుగోలు చేయడానికి కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులు ఎదురు చూశారు కానీ ఇక కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావనే నిరాశతో రైతులు మధ్య దళారులకు అమ్మి నష్టపోతున్నారు. రైతు ఉత్పత్తి సంస్థలు స్వయం సహకార సంఘాల ద్వారా రైతుల దగ్గరకు వెళ్లి వారు పండించిన పంటను కొనుగోలు చేసి మార్కెట్ సంస్థకు పంపించేవారు. దీంతో రైతుకు రవాణా ఖర్చు .కమిషన్. సంచుల ఖర్చులు. అర్తి హమాలి ఖర్చులు తగ్గేవి. ఇప్పుడు మార్కెట్లో విక్రయించిన. అంగట్లో మధ్య దళారులకు విక్రయించిన. కమిషన్. అర్థి హమాలి. రవాణా ఖర్చు. సంచుల ఖర్చులు. చెల్లించుకోవలసి వస్తుంది. దీంతో ఒక క్వింటాల్ దగ్గర రైతు కనీసం 400 రూపాయలు నష్టపోతున్నారు. ప్రభుత్వాలు ప్రకటించిన కనీసం మద్దతు ధర కంటే రైతు దాదాపు 225 రూపాయలు క్వింటాల్ దగ్గర నష్టపోతున్నారు. ఇప్పటికే మధ్య దళారులు రైతుల పొలాల దగ్గరకు వెళ్లి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేస్తున్నారు. రైతు భరోసా రాక పంటకు గిట్టుబాటు ధర లేక ప్రైవేట్ అప్పుల భారం పెరిగి రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. కోళ్ల ఫారాల యజమానులు అధికంగా మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికన్నా అధికారులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
08 నవంబర్ 2024

# ఏ కష్టమొచ్చిన నేనున్నా..!

- కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటా
- వట్‌పల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 7(జనంసాక్షి):**
నా ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేను ముందుంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం వట్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అభినందన సభకు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, ప్రజలకు తాను అండగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేయునట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కార్యకర్తలను ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజా కుటుంబాలకులో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే తనకు కానీ, సంగారెడ్డిలోని తన కార్యాలయంలో కానీ సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వట్‌పల్లి అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అదునాతన వసతులతో వట్పల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వట్పల్లి మార్కెట్ యార్డ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా మారిందన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యే గెలిచిన సమయంలో ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో వెళ్లడానికి ప్రజలు భయపడేవారని అలాంటిది ప్రస్తుతం మట్పల్లి ఒక పెద్ద పట్టణంగా మారింది అన్నారు. అల్లాదుర్గం మెటల్ కుంట, జోగిపేట-వట్పల్లి, సంగుపేట-పుల్కల్, అందోల్ నియోజకవర్గంలోని, రోడ్ల మరమత్తు పనులు రూ. 152 కోట్లతో త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవనం, మండల కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లి ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నట్లు తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. తన తండ్రి ఈ ప్రాంతంలో 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని, తాను ఇక్కడ 33 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నారని, తనను తన తండ్రిని ఆదరించిన ఈ ప్రాంత అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, జిల్లా పరిషత్ చైర్మన్ అందరూ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందేలా కార్యకర్తలు విభేదాలు మర్చి ఏకతాటిపై ఉండి పార్టీ కార్యకర్తలు గెలిపించాలని తద్వారా ఈ ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందేలా చూడనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 2004 సంవత్సరంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో జహీరాబాద్ ఎంపీగా సురేష్ షట్కర్ ఉన్న సమయంలో రోడ్డు వెడల్పు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు 32 కోట్లతో సుమారు 41 కిలోమీటర్లు రోడ్డు వెడల్పు పనులు చేపట్టినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు గత ప్రభుత్వాలు కనీసం రోడ్డు మరమ్మతులు చేసిన పాపాన పోలేదన్నారు. ప్రాంత అభివృద్ధిపై ప్రతిపక్ష పార్టీకి ఉన్న శ్రద్ధ అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డున చూస్తే అర్థమవుతుంది అన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని రోడ్ల మరమ్మత్తు పనులు రూ.152 కోట్లతో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, జూపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఆర్‌డిఓ పాండు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లికార్జున పాటిల్, సీనియర్ నాయకులు మరెల్లి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## షాపింగ్ మాల్స్‌కు పార్కింగ్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 07 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆ దిశగా మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మునిసిపల్ ట్రేడ్ లైసెన్స్ లు కూడా తనిఖీ చేయాలని లేని పక్షంలో నోటీసులు ఇవ్వాలని చెప్పారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డ్ కేడీఆర్ నగర్‌లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రమైన వివరాలతో ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, తదితరులున్నారు.



## జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఇంటింటి సర్వే

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తూప్రాన్ నవంబర్ 7 (జనం సాక్షి):**
ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులను బలోపేతం చేయడమే లక్ష్యం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ బ్యూరో, నంబరు 7(జనంసాక్షి):**
మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం రాయిన్ పల్లి ప్రాజెక్ట్ లో 100% రాయితీపై చేప పిల్లల విడుదల కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలోఒక లక్ష 13 వేల 672 చేప పిల్లలను 1 లక్ష 80 వేల ఖర్చుతో చేప పిల్లలను విడుదల చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఉచిత చేప పిల్లల పంపిణీ 100% రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపాలనేదే ఆశయంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, మత్స్యకారులకు 5 లక్షల ప్రమాద బీమా చేశామని మత్స్యకారులకు చేపలను అమ్మేందుకు 10 లక్షల విలువ చేసే వాహనాలను 40% సబ్సిడీతో అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 66 లక్షల చేప పిల్లలను దాదాపు 82 చెరువులల్లో ఉచితంగా విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు.చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మానేగాళ్ళ రాంకిష్టయ్య,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీష్ హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, అరి లక్ష్మణ్, మత్స్యశాఖ సిబ్బంది సంతోష్, భరత్, డేవిడ్ మల్లేష్ జయరాం,యాదగిరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణలో వ్యవసాయం లాభాల బాట పట్టిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హన్వాడ మండలం వేపూర్, బుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తూ, అందరికి అన్నం పెట్టే రైతు క్షేమంగా ఉండాలని ప్రజా ప్రభుత్వం కోరుకున్నదని, అందుకే రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిందని ఆయన స్పష్టం చేశారు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. రైతు పండించిన పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతా లో డబ్బులు జమ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధి మా ప్రభుత్వానికి ఉంది కాబట్టి వారికి మద్దతు ధర కల్పించడం తో పాటు సన్నారకం కు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఎవరి మాటలు విన వద్దని, దళారులను నమ్మి మోసపోరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో మీ ధన్యం అమ్ముకునే సౌలభ్యం కల్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణ, అచ్చన్న, వెంకటాద్రి, నాయకులు యాదవరెడ్డి, నవనీత, రఘు, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు, రవి, బొట్టు శీను, ఖాజాపాషా, సుబ్బారెడ్డి, వెంకటయ్య, అంజిలయ్య, లక్ష్మారెడ్డి, పెంట్యానాయక్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశం ఇవ్వద్దు

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సదాశివపేట నవంబర్ 7(జనం సాక్షి)**
పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వద్దని కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం సదాశివపేట మండల కేంద్ర సమీపంలోని శ్రీ వెంకటేశ్వర కాటన్ మిల్లు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని వల్లూరి క్రాంతి తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద పత్తి కొనుగోలు జరగాలని అన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రంలో అమ్మని రైతులకు కూడా నష్టం జరగకుండా చూడాలన్నారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం విక్రయ ధర పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ రైతుల ఖాతాలో డబ్బులు ఎన్ని రోజుల్లో డబ్బులు జమ అవుతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, ఆత్మకూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంగన్న, సిసిఐ అధికారులు వరప్రసాద్, మార్కెట్ కమిటీ సెక్రెటరీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యను ప్రోత్సహిస్తున్న ప్రధాని

### ప్రతి పాఠశాల అభివృద్ధికీ 2కోట్ల నిధులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నానాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పి ఎం శ్రీ యోజన తో పాలమూరు ఉన్నది జిల్లాలో 119 పాఠశాలలు అందులో నారాయణపేట జిల్లాలోని 19 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు 2 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్యనుగాలికి వదిలేసిందనీ అన్నారు.ఇప్పటి వరకు ఏడాది కావస్తున్నా విద్యాశాఖ మంత్రినీ నియమించలేదనీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వస్తున్నదన్నారు.



## రోడ్లను కల్లాలుగా మార్చి వాహనదారుల ప్రాణాలు తీయొద్దు

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో నవంబర్ 07 (జనంసాక్షి)**
రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల కుప్పలు కనపడక ధాన్యం కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయని, జిల్లాలో జరిగి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని, ప్రమాదాలకు కారణం కావద్దని రైతులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని,బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలి. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని డీకొని చనిపోవడం జరుగుతుందని, రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# కుటుంబ సర్వే కొందరికి ఖేదం- మరి కొందరికి మోదం

## ఆందోళనలో అనర్హులు- ఆశల్లో అర్హులు



**వనపర్తి,నవంబర్07(జనంసాక్షి):**
సమగ్ర కుటుంబ సర్వే ఏం తేల్చనుందనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తున్నది. దీని వల్ల ప్రయోజనం ప్రభుత్వానికా, లేక ప్రజానీకానికా అనే చర్చ ఊరూ, వాడా కొనసాగుతున్నది. ప్రజల్లో పలు అనుమానాలు ఉన్నప్పటికీ, ఈ సర్వేతో తెలంగాణ ప్రజలకు మేలు జరగుతుందని ప్రభుత్వం చెబుతోంది.కాని కుటుంబాల వివరాలను సేకరించడం ద్వారా గతంలో సంక్షేమ పథకాలను లబ్దిపొందుతున్న అనర్హులను గుర్తించి వారికి చెక్ పెట్టడానికేనని ప్రతిపక్షాల నాయకులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని ప్రతి అంశంపై అధ్యయన సర్వే చేశాక, అసలైన పథకాల లబ్ధిదారులను గుర్తించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి వంటి పలు అంశాలను ఈ సర్వే ప్రభావితం చేయనుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఏది ఏమైనా ఇప్పటి వరకు తమకు అందుతున్న పథకాలు ఈ సర్వే ద్వారా కోల్పోతామని సాధారణ ప్రజలు అందోళన చెందుతున్నారు. మరికొందరు ప్రభుత్వ పథకాలు ఇకనైన మాకు వస్తాయని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

### ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వం

ప్రజలకు మేలైన పాలన అందించాలన్నా,అసలైన అర్హులకు అన్ని పథకాలు అందాలన్నా ఈ సమగ్ర కుటుంబ సర్వే తప్పని సరి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ ప్రక్రియతో దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా ప్రణాళికలు రచించారు. పైగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు మాట ఇవ్వడంతో పకడ్బందీగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అందుకోసం అనుభవం ఉన్న ఉన్నత స్థాయి అధికారులను పూర్తి స్థాయిలో వినియోగించనుంది. ఇప్పటికే అందుకు అనుగుణంగా అధికారులను సన్నద్ధం చేసింది.

### సర్వే ఎవరు చేస్తారు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక సర్వేలో 36,549 మంది ఎస్‌జీటీలు, 3,414 మంది ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు పాల్గొంటారు. అలాగే 6,256 మంది ఎమ్మార్సీలు, 2 వేల మంది మినిస్టీరియల్ సిబ్బంది సైతం కార్యక్రమంలో సర్వేలో భాగం అవుతున్నారు. అయితే మొదట ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు మినహాయింపు ఇచ్చారు. కానీ, సర్వేకు ఎక్కువ మంది అధికారులు అవసరం కావడంతో ఆ ఉపాధ్యాయులను కూడా పూర్తి స్థాయిలో వినియోగించనుంది. ప్రభుత్వం. మొత్తంగా 80 వేల మందికిపైగా సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇక వీరంతా సెలవు రోజులు, ఆదివారాలు కూడా అని చేయాల్సి ఉంటుందని సమాచారం.సర్వే సిబ్బందికి గత 2 నెలల నుంచి శిక్షణ ఇవ్వడం.. మార్గదర్శకాలు చేయడం జరిగింది. సర్వే చేసే సిబ్బందికి ముందుగానే సంబంధిత అధికారులు వివరాలు ఇస్తారు. వాటి ఆధారంగా ఒక్కో ఇంటికి వెళ్లి... ప్రభుత్వానికి కావాల్సిన వివరాలు సేకరిస్తారు. ఈ ప్రక్రియ జరిగే సమయంలో ఇంటి యాజమాని ఒక్కరు ఉండే సరిపోతుందని ఓ సర్వే అధికారి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అడిగే ప్రశ్నలను 2 విభాగాలుగా విభజించారు. మొదటి విభాగంలో కుటుంబ యజమానితోపాటు ఇంటి సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరిస్తారు. రెండోవ విభాగంలో కుటుంబ పూర్తి వివరాలు తీసుకుంటారు. ఈ ప్రక్రియలో మొత్తంగా 56 ప్రశ్నలను,19 ఉప ప్రశ్నలను సర్వే అధికారులు అడుగుతారు. సర్వే సిబ్బందే ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తుండటంతో వివరాలు గోప్యతతోపాటు ఖచ్చితత్వంతో ఉండేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలు

సమగ్ర సర్వేలో మొదటగా ఎన్యూమరేటర్లు ఇంటి యాజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలు అడుగుతారు. అలాగే యాజమానితో కుటుంబ సభ్యులకు ఉన్న సంబంధం తెలపాల్సి ఉంటుంది. ఆ తర్వాత వయసు, జెండర్, మతం, కులం, ఉపకులం, మాతృభాష, వైవాహిక స్థితి, దివ్యాంగులు వంటి ప్రాథమిక వివరాలు సేకరిస్తారు. వీటితో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు నంబర్, ఫోన్ నంబర్‌లను సేకరించనున్నారు. అలాగే విద్యార్హత, ఉపాధి వివరాలు, కుటుంబ సభ్యుల భూ వివరాలు, రిజర్వేషన్, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి అంశాలను సర్వే సిబ్బంది అడుగుతారు. వలస వెళ్లారా, ఋణం తీసుకున్నారా, రేషన్ కార్డు వివరాలు, ఇంటి స్థితిగదులు వంటి కీలక అంశాలను తెలుకుంటారు.

### సర్వేలో కులగణన ఓ భాగం

సమగ్ర కుటుంబ సర్వేలోనే కుల, ఉపకులం వంటి వివరాలను సేకరిస్తుంది తెలంగాణ ప్రభుత్వం. తద్వారా రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత ఉంది అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రత్యేక కమీషన్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ చైర్మన్ గా విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వేంకటేశ్వరరావును ప్రభుత్వం ఇటీవలె నియమించింది. కమీషన్ ఏర్పాటు చేస్తూ బీసీ కలగణనపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన రిజర్వేషన్ అమలు చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది.

### అసలేందుకీ సర్వే

తెలంగాణలో ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో ఈ సర్వే చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఈ సర్వే పారదర్శకంగా జరిగితే తెలంగాణలోని ప్రతి ఇంటి ముఖ చిత్రం ప్రతిబింబం అవుతుంది. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు మార్గం సుగమం అవుతుంది. అలాగే అనర్హుల ఏరివేతకు అవకాశం దొరుకుతుంది. ఫలితంగా ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైస అర్హుడైన పేదలకి చేరుతుంది. అయితే గత ప్రభుత్వం కూడా ఈ రకమైన సర్వే చేసింది. ఇలాంటి ప్రయోజనాలే అసలైన పేదలు పొందుతారని తెలిపింది. కానీ, ఏళ్లు గడిచిన సర్వే ఫలితం పట్టాలెక్కలేదు. పేదల పరిస్థితిలో మార్పురాలేదు. మరి, ఈ సర్వే అయినా ఆ పరిస్థితులకు భిన్నంగా ఉంటుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

### రైతు భరోసా ఖర్చు తగ్గింపు కోసమేనా..!

సమగ్ర సర్వేలో భూ వివరాలు కూడా సర్వే సిబ్బంది నమోదు చేసుకుంటారు. అందువల్ల ప్రతి కుటుంబానికి ఎంత భూమి ఉందో తెలుస్తుంది. ఈ వివరాల ప్రకారం రైతులకు పంట పెట్టుబడి (రైతు భరోసా) పథకం అమలు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకి రూ.15వేల వరకు రైతుకు ఏటా చెల్లించనుంది. కానీ రైతుల రుణ మాఫీ కారణంగా గత 2 పంటలకు చెల్లించలేదు. అయితే ఈ సర్వే పూర్తి అయితే 7 నుంచి 10 ఎకరాల లోపు ఉన్న చిన్న , సన్నకారు రైతులను గుర్తించి సాగు చేసే భూమికి మాత్రమే రైతు భరోసా ఇచ్చే ఆలోచన చేస్తోంది సర్కార్. తద్వారా అసలైన అర్హులకు పంట సాయం అందడంతోపాటు ప్రభుత్వ ఖర్చు వృథా అవ్వదు అనేది కాంగ్రెస్ నాయకుల మాట.

## యాదాద్రిలో.. దేశంలోనే మొట్టమొదటి
# ఎత్తైన స్వర్ణగోపురం



- 1600 చదరపు అడుగుల బంగారు తాపడం సంబంధిత పనులు పూర్తి
- ఈ నెల 15 నుంచి విమాన గోపురానికి అమర్చే పనులు ప్రారంభం
- విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం
- వైటిడిఏ, దేవాదాయ శాఖ పనులపై మంత్రి కొండా సురేఖ సమీక్ష



**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 7 (జనం సాక్షి) :** దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన పనులపై సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. యాదగిరి గుట్ట దేవాలయ సమగ్రాభివృద్ధికి యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఎ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటిడిఎ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, దేవాదాయ శాఖ ఈవో మంత్రి సురేఖకి కూలంకషంగా వివరించారు. వైటిడిఎ ఆధ్వర్యంలో దేవాలయం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి మొత్తం 1241.36 ఎకరాల భూమి సేకరించినట్టుగా వైటిడిఎ వైస్ ఛైర్మన్ కిషన్ రావు తెలిపారు. యాదగిరి గుట్ట దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనుమతుల నిమిత్తం వారి కార్యాలయంలో వున్న విషయాన్ని వైస్ ఛైర్మన్ తెలుపగా, మరోసారి సమీక్షించిన తర్వాత భూమిని సేకరించేది లేనిది తెలియజేస్తామని మంత్రి సురేఖ వైస్ ఛైర్మన్‌కు స్పష్టం చేశారు. గాలి గోపురం విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి పరిహారంలో భాగంగా అందించనున్న ప్రయోజనాల వివరాలపై మంత్రి సురేఖ ఆరా తీశారు. వీరిలో 162 మందికి అందించనున్న షెట్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అందించాలని నిర్దేశించా రు. దేవాదాయ శాఖ దాతల విరాళాలతో చేపట్టిన వివరాలను యాదగిరి గుట్ట దేవాలయ ఈవో వివరించారు. విమాన గోపురం బంగారం తాపడం పనులను మార్చి 1 నుంచి జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలలోపే పూర్తిచేయాలని ఆదేశారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డి మహా కుంభాభి షేకం జరిపిన తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వస్తామన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటిడిఎ వైస్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జెసి రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ
# నీరు వచ్చేనా?



**మిషన్ భగీరథ నీటి సరఫరాలో అధికారుల ఉదాసీనత**

- దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ట్యాంక్ ఉన్న నీళ్లు మాత్రం సున్నా
- నెల రోజుల నుండి భగీరథ నీరు రావడంలేదని కాలనీవాసులు మండిపాటు
- అధికారులకు చెప్పిన పట్టించుకోని వైనం

**దోమ నవంబర్ 7 (జనం సాక్షి) :** అధికారుల నిర్లక్ష్యంతో కాలనీ వాసులకు త్రాగు నీటి తిప్పలు తప్పడం లేదు. పలు మార్లు నీరు రావడం లేదని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి అవస్థలు కాలనీ వాసులు ఎదుర్కొంటున్నారు. తొంబై వేయిల నీటి నిల్వ సామర్థ్యం గల మిషన్ భగీరథ ట్యాంక్ ఉన్నప్పటికి సుమారుగా యాభై నుండి అరవై కుటుంబాలు ఈ ట్యాంక్ ద్వారా భగీరథ నీటిని వాడుకుంటున్నారు. గత ముప్పై రోజుల నుండి ఒక చుక్క నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు ఎందుకు రావడం లేదని మిషన్ భగీరథ వాటర్ మ్యాన్ ను ప్రశ్నిస్తే మీ ట్యాంక్ కు నీళ్లు ఎక్కించే పైప్ చిన్నదిగా ఉందని, అందుకే నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా అదే పైప్ లైన్ నుంచి ట్యాంకు కు నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు నీటిని అందించినప్పటికీ, ప్రస్తుతం అదే ట్యాంకుకు ఎందుకు ఎక్కడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే కాలనీవాసులకు నీటి సరఫరా జరగడంలేదని ప్రజలు మండిపడదుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నెలరోజుల నుండి నీరు రావడం లేదు

**జాకటి వెంకటయ్య, కాలనీ వాసుడు, దోమ**



కాలనీలో గత నెల రోజుల నుండి నీటి చుక్క కూడా రావడం లేదు. 40 నుండి 90 వేల నీటి సామర్థ్యం గల ట్యాంకు ఉన్నప్ప టికీ వాటికి నీరు ఎక్కించడంలో అధికారులు ఉదాసీనత వహిస్తున్నారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు. ఉన్న ఒక గ్రామ పంచాయతీ బోరు నుంచి నీటిని తెచ్చుకొని సర్దుబాటు చేసుకుంటున్నా మని ఆ బోరు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉడుతుందో తెలియని పరిస్థితి

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాం**

**చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, దోమ**

ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఏఈ, డిఈ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని చెప్పారు. కాలనీవాసుల సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటాను.

## భారతీయ సంస్కృతిలో చట్ పూజ పండుగది ఓ ప్రత్యేక స్థానం




**శేరిలింగంపల్లి అక్టోబర్ 07 (జనంసాక్షి) :** పండుగలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలని, ప్రతి పండుగకు ఓ నేపథ్యం ఉన్న తరుణంలో ఉత్తర భారతీయులు ఘనంగా నిర్వహించుకునే చట్ పూజ పండుగది ఓ ప్రత్యేక స్థానం అని ప్రజా పద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చట్ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ భారత దేశంలో ఎంతో ప్రాచుర్యం పొందిన చట్ పూజ పర్వదినాన్ని ప్రకృతితో మేళవించి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. హిందువులు, ప్రత్యేకించి ఉత్తర భారతీయులు అత్యంత పవిత్రంగా ప్రకృతి మాతను కొలుస్తూ ప్రకృతి ఒడిలో నిర్వహించుకునే గొప్ప పండుగగా ఆయన అభివర్ణించారు. ఛట్ పూజ పర్వదినాన్ని ప్రధానంగా బీహార్, జార□ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో కార్తీకమాసంలో జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అన్నారు. ఛట్ పూజను దళ ఛట్, ఛతి, సూర్య షష్ఠి అని కూడా పిలుస్తుంటారని, అత్యంత ప్రాచీనమైన భారతీయ పండుగలలో ఛట్ పూజ ఒకటిగా నిలుస్తుంది అన్నారు. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని చట్ పూజా కార్యక్రమంలో భాగంగా ప్రార్ధిస్తుంరు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని అక్కడి ప్రజల నమ్మకమని, పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధించడం వీరి ప్రత్యేకతగా ఆయన వివరించారు. చట్ పూజ నిర్వహించే సమయంలో దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పించడంతోపాటు కుటుంబీకులు అందరూ కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో సూర్యుడికి అభిముఖంగా నిలబడి పూజా కార్యక్రమం నిర్వహిస్తారని అరికెపూడి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మంత్రి ప్రగఢ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**రాజేంద్రనగర్, నవంబర్7(జనం సాక్షి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పై ఆసక్తిని పెంపొందించే విధంగా టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దుతుంది.టైనీ స్కాలర్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగ సీత ప్రోత్సాహంతో ఇంటర్ స్కూల్ కాంపిటీషన్‌లో భాగంగా కులీ కుతుబ్‌షా స్టేడియంలో నిర్వహించిన కోకో, బ్యాడ్మింటన్, కబడ్డీ,వాలీబాల్, క్యారమ్స్, రన్నింగ్, చెస్‌లో టైనీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. బ్యాడ్మింటన్‌లో 8వ తరగతి చదువుతున్న అక్షయ్ మొదటి స్థానంలో నిలిచాడు. విద్యార్థులలోని వివిధ రకల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయురాలు నాగ సీతను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## కాలనీ అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తాం : కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్ బి నగర్ నవంబర్ 7(జనం సాక్షి) :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఓ కాలనీలో 78,00,000 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించ డం జరిగింది మరియు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ లోని సమస్యలు మరియు అభివృద్ధికి కృషి చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది.

## నాణ్యతతో పరిశోధనలు నిర్వహించినప్పుడే గుర్తింపు పొందుతారు

**చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.వి. పురుషోత్తంరెడ్డి**



**మొయినాబాద్, (జనం సాక్షి) :** సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు నిర్వహించినప్పుడే గుర్తింపు, అవార్డులు పొందుతారని చైతన్య డిమ్ టూబీ యూని వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.వి. పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో వైషాలివీరారెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.వి. పురుషోత్తంరెడ్డి పాల్గొని వైషాలివీరారెడ్డికి డాక్టరేట్ను అందజేశారు. వైషాలివీరారెడ్డి డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఎనాలటికల్ అండ్ బయో ఎనాలటికల్ అనే అంశంపై థీసిస్ చేసేందుకు గాను చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి ఫార్మసిటీకల్ అనాలసీస్లో నిర్వహించిన పరిశోధనతో పీహెచ్ఎ పట్టా పొందారు. ఈ సందర్భంగా చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో ఫార్మసీ విభాగం ఆచార్య కుమారస్వామి మార్గదర్శకంలో ఆమె ఈ పరిశోధన నిర్వహించారు. డాక్టరేట్ పొందిన వైషాలివీరారెడ్డిని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి.వి. పురుషోత్తంరెడ్డి, అధ్యాపకులు అభినందించి సన్మానించారు. ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు నిర్వహించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. డాక్టరేట్ పొందడం అభినందనీయమని సూచించారు. మరెన్నో పరిశోధనలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా ఉండేలాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సి. హెచ్. సాత్వికరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, రిసర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ పెరిక్ రిఫెన్ రూబెన్, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, శంకరయ్య, రాజు, పిఆర్వో రాంబాబు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన కమిషనర్ ప్రదీప్ కుమార్



**రాజేంద్రనగర్ నవంబర్ 7 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే(సమగ్ర కుటుంబ సర్వే) కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో కుటుంబ సర్వేను ఎన్యూరేటర్ల తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కుటుంబ సర్వేలో ప్రజలు భాగ్యస్వాములై అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈఈ సంజయ్ , ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ స్కూల్‌లో జీనియస్ 4కీ బుక్ ఆవిష్కరణ

**చింతకాని, నవంబర్ 7( జనం సాక్షి) :** జీనియస్ 4 ను సక్సెస్ చేయాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు విజ్ఞప్తి చేశారు. గురువారం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో జీనియస్ 4 కీ బుక్ ఆవిష్కరించారు. జీనియస్ 3 లో గ్లోబల్ స్కూల్ లో ఐదుగురు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఐదుగురు విజేతలు దారెల్లి మురళీ కృష్ణ, చిర్రా వైష్ణవి, సిరిసాని గ్రహిత, నరేష్, సోహెల్ లను అభినందించారు. జీనియస్ 4 లో కూడా గ్లోబల్ విద్యార్థులు సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. ఈసారి గ్లోబల్ స్కూల్ లో ప్రత్యేక సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రైనింగ్ క్లాస్ కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, గుత్తా శివశంకర ప్రసాద్, గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు, సి. హెచ్.తిరుపతిరావు,వి.కోటేశ్వరరావు,దారెల్లి మురళీ కృష్ణ లు పాల్గొన్నారు.



**రెండు రాష్ట్రాలపై ప్రభావం**

పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాలూ కలుషిత బారినపడే అవకాశముంది. నదులు, వాగుల్లో ఆ పరిశ్రమ రసాయనలు కలిసి భవిష్యత్తుతరాలకు దెబ్బకానుంది. ఈ కంపెనీకి దగ్గరగా ఉన్న గద్వాల జిల్లాలోని గ్రామాలతో పాటు కర్నూల్ జిల్లాలోని పలుగ్రామాల్లో పంటలు కూడా పండించే పరిస్థితి ఉండదు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే రేడియేషన్ పొల్యూషన్ కూడా ప్రజలను అనారోగ్యాల పాల్జేస్తాయి. అందుకే రాజోలి, అయిజ మండలాలతో పాటు కర్నూల్, కడప జిల్లాలకు చెందిన ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకోకుండా ఉండాలంటే పోరాటమే శరణ్యమని భావిస్తున్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే..
# తుంగభద్ర మరో మూసీ!

**చుట్టుపక్కల నీటి వనరులన్నీ కలుషితం**

**జోగులాంబ గద్వాల జిల్లా సహాకడప, కర్నూల్ జిల్లాలకు సాగుతాగుకూ నష్టం**

**గద్వాల, నవంబర్ 7 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ పెనుముప్పుగా పరిణమించనుంది. పల్లెల్లో పచ్చదనం కళ కరువై కళావిహీనంగా మారనుంది. చుట్టుపక్కల పదుల సంఖ్యల్లో గ్రామాలకు తాగునీరు కరువై కలుషిత నీరే దిక్కవనుంది. దీంతో కృష్ణానదికి ఉపనది అయిన తుంగభద్ర జలాలన్నీ గరళంగా మారనున్నాయి.

తెలంగాణ సాధించిన తర్వాత ఆర్డీఎస్‌కు ప్రత్యామ్నా యంగా నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల జలాలు కూడా వాడకానికి దూరమవుతాయి. అసలే పెద్దధన్వాడ దిగువన తుమ్మిళ్ల ఉండటంతో ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలన్నీ వేగంగా అందులో కలిసిపోయే అవకాశముంది. సుంకేశుల వద్ద కేసీ కెనాల్ భారీ ప్రాజెక్టు కూడా ఈ ఫ్యాక్టరీ బారినపడనుంది. కడప, కర్నూల్ జిల్లాలకు తాగు సాగుకు వినియోగిస్తున్న నీరు ఫ్యాక్టరీ వ్యర్థాల వల్ల విషతుల్యం అవుతాయి. ఇదే జరిగితే మనుషుల ఆరోగ్యాలు పాడవడమేగాక పశువులకూ ప్రమాదకరంగా మారనున్నాయి. ఇలాంటి పరిశ్రమలు మరో రెండు తోడైతే భవిష్యత్తులో తుంగభద్ర మరో మూసీగా మారే ప్రమాదముందని పల్లెప్రజలు, పర్యావరణ హితులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.



# పేదల జీవనస్థితి గతులను మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం

- నాడు స్వచ్ఛమైన మూసి నేడు మురికి కోపం
- కష్టమైన ఇబ్బందులు ఎదురైన కచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 7 ( జనంసాక్షి):** మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవనస్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ పాదయాత్రను పురస్కరించుకొని గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా సంగం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసి ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టమైనప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. మూసీ పరివాహక రైతులు, ప్రజలు, కులవృత్తుల ఈతి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసి పాదయాత్ర చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది ఈరోజు మూసి వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని దుద్దీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్ధీకరణ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు .దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరు మీద 50 వేల కోట్ల రూపాయలు, కాలేశ్వరం పేరు మీద లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని ,కానీ మురికి కూపంగా మారిన మూసీ నది మాత్రం గుర్తుకు రాలేదని అన్నారు. ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి . సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, డిపిఓ సునంద రోడ్లు భవనాల శాఖ నల్గొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

- స్వల్పంగా దగ్ధమైన పత్తి..
- మంటలు ఆర్పి వేయడంతో తప్పిన ప్రమాదం..



**బూర్గంపహాడ్ నవంబర్ 07 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో అనుశ్రీ జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని పత్తి దగ్ధమైంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్వహిస్తున్న అనుశ్రీ జిన్నింగ్ మిల్లులో టైల్స్ నడుస్తుండగా ఒక్కసారిగా మోటారు హీట్ కావడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో మిషనరీ వద్ద ఉన్న పత్తికి అంటుకోవడంతో పత్తి స్వల్పంగా కాలిపోయింది. అలారం మ్రోగడంతో వెంటనే మిల్లు యాజమాన్యం, సిబ్బంది స్పందించి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో 40 నుంచి 50 కిలోల పత్తి అగ్నికి ఆహుతైందని, రూ.10వేల నుంచి రూ.20వేల వరకు నష్టం వాటిల్లిందని మిల్లు నిర్వాహకులు రామాంజి రెడ్డి తెలిపారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్సై రాజేష్ అక్కడకు చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్( సిఎండి) కర్నాటి వరుణ్ రెడ్డి
- ఖమ్మం రూరల్లో జిల్లా ఎన్పీ డీసీఎల్ , ఓ&ఎం స్టాఫ్‌కు అవగాహన సదస్సు



**ఖమ్మం రూరల్, నవంబర్ 07 (జనంసాక్షి) :** విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటూ కన్స్యూమర్ కు నాణ్యమైన సప్లై ను అందజేయాలని విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా ఎన్పీడీసీఎల్, ఓ%఑% ఎం స్టాప్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణాలు ,పల్లెలు అనే తేడా లేకుండా విద్యుత్ వినియోగం అధిక సంఖ్యలో పెరిగిందన్నారు. దీనికి అనుగుణంగానే అధికారులు సిబ్బంది పనిచేసే కన్స్యూమర్ కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు సంభ వించకుండా అప్రమత్తతోపాటు నాణ్యమైన పరికరాలను వినియోగించాలన్నారు. అలాగే విద్యుత్ శాఖ చేసే సూచనలను క్షేత్రస్థాయిలో పాటించడం ద్వారా ప్రమాదాలకు అవకాశం ఉండదన్నారు. ప్రధానంగా విద్యుత్ వైర్లు, ఇతర పరికరాలు నాణ్యత కలిగినవై ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇల్లు, పరిశ్రమలు మరెక్కడైనా విద్యుత్ వినియోగిస్తున్నప్పుడు సరఫరా ఎలా? ఉంది పూర్తిగా ఆగిపోతుందా ?లేదా సమస్యలు ఉన్నాయా? అనే విషయాలను తరచూ అధికారులు సిబ్బంది తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరా పట్ల అప్రమత్తతతో ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ టీ మధుసూదన్ రావు, డైరెక్టర్ హెచ్ ఆర్ డి బి అశోక్ ,చీఫ్ ఇంజనీర్ కిషన్ ,సురేంద్ర, డిఇడి చినబాబు, ఇతర డీఈలు, ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, నవంబర్ 7 (జనంసాక్షి ) :** మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పెండ్లిపాకల చెరువులో మత్స్యకారులతో కలిసి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై చేపపిల్లలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేప పిల్లల పెంపకంపై దృష్టి సారించింది అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అన్నారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి, ఎఫ్ డి ఓ మారయ్య, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, సొసైటీ సెక్రటరీ భీమ్ సింగ్, మత్స్య సహకార సంఘం చైర్మన్ నేనావత్ సక్రు నాయక్, మాజీ చైర్మన్ నేనావత్ శంకర్ నాయక్, నాయిని మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్,నేనావత్ లక్కిదాస్ నాయక్, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,బొడ్డుపల్లి సైదులు, మాజీ జడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ మధు నాయక్, మాడ్గుల యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ అమర్ సింగ్, డైరెక్టర్స్ రమేష్, శ్రీను, పిక్ల, బుడ్డా నాయక్, పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్న తీరుపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.రాంబాబుతో కలసి అడిషనల్ డిఆర్డి, డీపీఎంలందరితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణపై, కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు, కమిటీ వారు నిర్వహించే విధానం జిల్లా నుండి పర్యవేక్షణ చేస్తున్న తీరుపై మండలాలు, సెంటర్ వారీగా రివ్యూ చేసి, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో కొనుగోలు ప్రారంభించాలని, కేంద్రానికి కేటాయించినవి మాత్రమే మిల్లులకు, సంబంధిత పత్రాలతో ట్రాన్స్ పోర్ట్ చేయాలని తెలిపారు.ట్రక్ షీట్స్ రవాణా అయిన వెంటనే 24 గంటల లోపు ట్యాబ్ ఎంట్రీ నమోదు చేయాలని తెలిపారు.ప్రతి మిల్లు దగ్గర ట్రక్ షీట్ లు వెంటనే కొనుగోలు కేంద్రానికి తెచ్చుకోవటానికి లేదా వాట్స్ అప్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకొని, ట్యాబ్ ఎంట్రీ కంప్లీట్ చేసుకోవాలని అన్నారు.ఈ సదుపాయం కొరకు ప్రతి మిల్లులో ఒక ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు తెలిపారు.ట్యాబ్ ఎంట్రీ పూర్తయిన వెంటనే 24 గంటలలో రైతుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేసేలా సిబ్బంది అందరు పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి అప్పారావు, ఏపిడి రామ్ సురేష్, ఏపీఎంలు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా నిర్మూలనే ధ్యేయం

- విధులలో అధికారుల అప్రమత్తంగా ఉండాలి..
- బ్రిడ్జి వద్ద చెక్పోస్ట్ ని ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాచలం (క్రైమ్) నవంబర్ 07 (జనంసాక్షి)** పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద చెక్ పోస్టును గురువారం సాయంత్రం పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిత్యం అప్రమతంగా ఉండాలని, ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం వాహన తనిఖీలు చేయాలన్నారు. తనిఖీల సమయంలో ఏమి చేయాలో, చేయకూడదో సిబ్బందికి ఆయన స్పష్టంగా వివరించారు. రాత్రి సమయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది రేడియం జాకెట్స్ ధరించాలని, భద్రతా పరమైన చర్యలు తప్పకుండా తీసుకోవలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ లలో భద్రాచలం టౌన్ సీఐ సంజీవ రావు, టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం పాదయాత్రను విజయవంతం చేయాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, నవంబర్ 7 (జనంసాక్షి):** పూర్తిస్థాయిలో విషతుల్యంగా మారిన మూసీ నది ప్రక్షాళన చేయాలని, మూసీ నది పరివాహక ప్రాంతం గ్రామాల్లోని ప్రజల దీర్ఘకాలిక కోరిక అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్ లో ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని 80 శాతం మంది మూసీ నది నీటిని సాగునీరుగా తాగునీరుగా ఉపయోగించుకుంటున్నారని ఆయన తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి పునర్జీవనం కల్పించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయంతో ఈ ప్రతిష్ఠాత్మకమైన మూసీ నది ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. అనంతగిరి కొండల్లో నుండి ప్రవహిస్తూ స్వచ్ఛంగా హైదరాబాద్ కు చేరుకున్న మూసి నీరు హైదరాబాదు నుంచి నల్గొండ జిల్లా వాడపల్లిలో కృష్ణా నదిలో కలిసి వరకు అనేక విషపదార్థాలు కలిసి కలుషితమైందని ఆయన అన్నారు. మూసి నది ప్రక్షాళనకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి విమర్శలు చేస్తూ అడ్డుతగులుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాలకు ప్రజలపై ప్రేమ గాని, ప్రజల ఆరోగ్యాలపై బాధ్యతగాని లేనే లేవని వారికి రాజకీయమే ముఖ్యం అని ఆయన విమర్శించారు. ఈనెల 8న వలిగొండ మండలంలోని మూసీ నది పరివాహ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి కాలుష్యంగా మారిన మూసీ నది ని పరిశీలించనున్నారని అని తెలిపారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్ని విధాలుగా ధ్వంసం చేసిందని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులన్నిటిని పెండింగ్లో పెట్టారని ఏ ఒక్కదాన్ని కూడా పూర్తి చేయలేదని, ఎన్నికల ముందు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికాకుండానే కొన్ని గంటలపాటు పంపుల నడిపి పూర్తి చేసినట్లు ప్రకటించుకున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అత్యంత శ్రద్ధతో పనులు పూర్తి చేశారని ఆయన తెలిపారు. గత ప్రజాప్రతినిధులు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, రోడ్డు విస్తరణ పనులు అత్తవస్తంగా నిర్వహించారని, అవి ఇప్పుడు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని, మీరు సిద్ధమని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఆయన చేసిన దోపిడిపై లోతుగా తోడితే అనేక విషయాలు తెలుస్తాయని కక్ష సాధింపు చర్య అవుతుందని కోరుకుంటున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలలో ధర్మారెడ్డి పల్లి కాలువలో నీరు పాటించలేదని, మేము వచ్చిన ఈ కొద్ది నెలల్లోని కాలువలో నీరును పారించి నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల్లోని అనేక చెరువుల నింపామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ గౌడ్, గుత్త నరసింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మహమ్మద్ రేహాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమిరోద్దీన్, గోదాస్ పృధ్వీరాజ్, అప్పం లక్ష్మీనర్సు, మాడూరి జ్యోతి రామచంద్రరావు, గాదే శోభారాణి, సాలూరు లింగం, గురుకు శివ, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నరసింహ, తదితరులున్నారు.

## గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్



**భద్రాచలం, నవంబర్ 7 (జనం సాక్షి):** ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువు, నాణ్యమైన భోజనంతో పాటు విద్యార్థుల యొక్క సామానులు భద్రపరచుకోవడానికి బీరువాలు, డైనింగ్ టేబుల్ సెట్స్ అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్లో ఆశ్రమ పాఠశాలలకు బీరువాలు డైనింగ్ సెట్స్ సరఫరా చేయుటకు టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ వీటినిసరఫరా చేయడానికి వరంగల్ భద్రాచలం ఖమ్మం నల్గొండ నుండి టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు సామానులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందన్నారు. టెండర్ సమయంలో చూపిన సామాన్లను మాత్రమే ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నాసిరకంగా ఉన్న సామానులు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి సమ్మయ్య ఏటిడిఓ సత్యవతి, భాష మరియు ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట మండలం ఇమాంపేట-1 ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం పరిశీలించారు.రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి కేంద్రం నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం కొలిచే మిషన్ ద్వారా స్వయంగా పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.ధాన్యాన్ని తూకం వేసే మిషన్ ను పరిశీలించారు.నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి సూచనలు చేశారు. కొనుగోలు కమిటీ హమాలీలతో ఎగుమతులు దిగుమతులు త్వరగా చేయాలని అన్నారు.ధాన్యం ట్రాన్స్ పోర్ట్ ఏ విధంగా చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కమిటీ నిర్వహించే తీరును చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వి.అప్పారావు, అడిషనల్ డిఆర్డిఓ పిడి రామ్ సురేష్ ,డిపిఎంలు ఆంజనేయులు, రత్తయ్య, లక్ష్మీనారాయణ, ఏపీఎం వెంకయ్య, సీసీ సైదులు, కొనుగోలు కమిటీ అధ్యక్షురాలు నాగమణి, ట్యాబ్ ఆపరేటర్ నాగమణి ఏఈఓ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా అంతర్జాతీయ పరిణామాలు

- ఉద్యోగాల కోతతో భారతీయులపై ప్రభావం
- గుబులు పుట్టిస్తున్న హెచ్1 బి వీసాల వ్యవహారం

**న్యూఢిల్లీ, నవంబర్7 (జనంసాక్షి) :** దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న వేళ అంతర్జాతీయ పరిస్థితులు కూడా భారతీయులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అమెరికా తదితర దేశాల్లో పనిచేస్తున్న వారికి ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ట్విట్టర్,మెటా తదితర సంస్థల్లో పరిణామాలతో చాలామంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ట్విట్టర్ లో ఉద్యోగం కోల్పోయిన అమెరికాలోని మనోళ్లకు కొత్త చిక్కు వచ్చి పడింది. హెచ్ 1బీ వీసాపై అక్కడ ఉంటున్న మనోళ్లు.. రెండు నెలల్లోగా కొత్త ఉద్యోగంలో చేరాలి. లేదంటే అమెరికా వదిలి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీంతో ట్విట్టర్ తదితర సంస్థల్లో ఉద్యోగం కోల్పోయిన మనోళ్లందరూ కొత్త జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలోని కంపెనీలు నాన్ ఇమిగ్రెంట్ వీసా హెచ్ 1బీ కింద ఇతర దేశాల ఎంప్లాయీస్ ను తీసుకుంటాయి. ఈ వీసా కింద ఎక్కువ శాతం మన దేశం, చైనా వాళ్లే వెళ్తుంటారు. హెచ్-1బీ వీసాతో మూడేండ్ల పాటు అమెరికాలో ఉండొచ్చు. ఈ గడువు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. మొత్తం మీద ఆరేండ్లకు మించి ఉండరాదు. అయితే చట్ట ప్రకారం.. ఉద్యోగం లేకుండా హెచ్ 1బీ వీసాపై అమెరికాలో ఉండడానికి వీల్లేదు. ఈ వీసా ఉండి ఉద్యోగం కోల్పోయిన వాళ్లు రెండు నెలల వరకు దేశంలో ఉండొచ్చు. అంతలోపు వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే దేశం వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎక్స్‌లో ఎంతమందిని కంపెనీ తొలగించిందనేది స్పష్టత లేదు. ఒకవేళ కొత్త జాబ్ దొరకకున్నా హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలో ఉండేందుకు ఒక అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వాళ్లు బీ2 వీసాకు మారాలని సూచిస్తున్నారు. ఇది విజిటర్ వీసా. దీనిపై గరిష్టంగా 6 నెలలు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత కొన్ని నెలలు పొడిగించుకునే అవకాశం కూడా ఉంది. 45 రోజుల్లోగా జాబ్ దొరక్కపోతే బీ2 వీసాకు దరఖాస్తు చేసుకోవాలి. దీంతో మాజీ ఉద్యోగులకు కొంత టైమ్ దొరుకుతుంది. అప్పుడు కొత్త జాబ్ చూసుకొని మళ్లీ హెచ్ 1బీకి మారిపోవచ్చు. అయితే బీ2 వీసాపై ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదు. ఈ టైమ్‌లో బతికేందుకు అవసరమైన డబ్బులు సమకూర్చు కోవాలని యూఎస్ ఇమిగ్రేషన్ సూచిస్తోంది. కాగా, మాజీ ఉద్యోగులు కొంద రు వర్సిటీల్లో అడ్మిషన్లకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ వారంలోనే వేలాది మంది ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేం దుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించేందుకు మెటా నిరాకరించింది. సెప్టెంబర్ క్వార్టర్ లో నిరాశజనక ఫలితాలు నమోదవుతాయని భావిస్తున్న మెటా వచ్చే ఏడాది నాటికి కంపెనీ స్టాక్ వాల్యూ 67బిలియన్ డాలర్ల మేర తగ్గుతుందని అంచనా వేస్తోంది. ఈ ఏడాది ఇప్పటికే మెటా అర ట్రిలియన్ డాలర్ల మేర నష్టాన్ని మూటగట్టుకుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గడం, టిక్ టాక్ నుంచి ఎదురవుతున్న పోటీ, యాపిల్ ప్రైవసీ పాలసీలో చేసిన మార్పులు, మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉండటం తదితర అంశాలు తలకు మించిన భారాన్ని మోపుతున్నట్లు మెటా చీఫ్ జూకర్ బర్గ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మెటావర్స్ కోసం భారీ మొత్తంలో పెడుతున్న పెట్టుబడి నుంచి పదేళ్ల తర్వాత గానీ రాబడి వచ్చే అవకాశం లేదు. కాస్ట్ కట్టింగ్‌లో భాగంగా ఉద్యోగ నియామకాలను పక్కన బెట్టడంతో పాటు ఉన్న ఉద్యోగులను సైతం సాగనంపాలని అనేక కంపెనీలు నిర్ణయించినట్లు సమాచారం. ఇలాంటి పరిస్తితి అమెరకిన్లకైనా, మనకైనా తట్టుకోవడం కష్టం. అలా కాకుండా మానవ వనరులను ఉపయోగించుకునేలా ఆయా కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ఉత్తమం.




| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹ 68,850 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹97,500

## ట్రంప్ విజయంతో 300 బిలియన్ డాలర్లకు చేరువకు..

- ఎలన్ మస్క్ వ్యక్తిగత సంపద..!




**వాషింగ్టన్, నవంబర్ 7 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికతో టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ వ్యక్తిగత నికర సంపద గురువారం ఒక్కరోజే 26 బిలియన్ డాలర్లు వృద్ధి చెందింది. ట్రంప్ ఎన్నికతో యూఎస్ స్టాక్ మార్కెట్లలో పాజిటివ్ ధోరణి కనిపించింది. టెస్లా షేర్లు పుంజుకున్నాయి. టెస్లా షేర్లు 14.75 శాతం వృద్ధి చెంది 288.53 డాలర్ల వద్ద ముగిశాయి. దీంతో ఒక్కరోజే ఎలన్ మస్క్ వ్యక్తిగత సంపద 290 బిలియన్ డాలర్లకు పెరిగింది. 300 బిలియన్ డాలర్ల మార్కుకు అత్యంత చేరువలో ఉన్నారు. ఈ ఏడాదిలో ఎలన్ మస్క్ సంపద 60 బిలియన్ డాలర్లు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలుపు కోసం ఎలన్ మస్క్ విస్తృత ప్రచారం చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ (మాజీ ట్విట్టర్)ను వినియోగించారు. తన మద్దతుదారులు, అభిమానుల నుంచి 120 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించారు. ఫ్లోరిడాలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ ఎలన్ మస్క్ ఒక స్టార్ అని అభినందనల్లో ముంచెత్తారు.

# విపణి

## నకిలీ బ్యాంక్ గ్యారెంటీల సమర్పణ

- అనీల్ అంబానీ సోలార్ ఎనర్జీపై నిషేధం




**ముంబై, నవంబర్7 (జనంసాక్షి) :** ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి మరో పెద్ద చిక్కొచ్చిపడింది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపై సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ లిమిడెట్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఈ కంపెనీ ఎస్ఈసీఐ నిర్వహించే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలుండదు. ఎస్ఈసీఐ జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఈసీఐ తాజాగా ప్రకటించింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేసి, వెంటనే సంస్థపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టులోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో రూ.25 కోట్ల జరిమానా విధించింది. అయితే అక్టోబర్‌లో సెక్యూరిటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ సెబీని పెనాల్టీ వసూలుచేయకుండా ఆపినప్పటికీ.. ఆయనపై నిషేధం కొనసాగుతోంది.

## బంగారం ధరల్లో భారీ పతనం

**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపుతో భారత్ లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. గురువారం 10 గ్రాముల బంగారం ధర రూ. 76వేల 920 కి పడి పోయింది. బుధవారం బంగారం ధర రూ. 79వేల 930 ఉండగా.. రూ.2వేలు తగ్గింది. భారత్ తోపాటు అంతర్జాతీ యంగా బంగారం ధరలు బాగా తగ్గాయి. అక్టోబర్ నెలలో దేశీయంగా రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు.. బులియన్ అసోసియేషన్ ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 1.10 గంటల సమయానికి రూ. 76వేల 920 గా ఉన్నాయి. బుధవారం తో పోలిస్తే బంగారం ధర రూ. 2010 లు తగ్గింది. మరోవైపు కిలో వెండి ధర రూ. 91వేల 140గా ఉంది.

# జాతీయం అంతర్జాతీయం

## నామినేషన్ వేసిన ఓ నేత కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్



**జైపూర్, నవంబర్ 7 (జనంసాక్షి) :** ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఓ నేతను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. రాజస్థాన్‌లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఈనెల 13న ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో డియోలి-ఉనియారా అసెంబ్లీ స్థానం నుంచి నరేష్ మీనాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించింది. అక్కడ కేసీ మీనాను బరిలోకి దింపింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నరేష్ మీనా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన హస్తం పార్టీ నరేష్ మీనాపై సస్పెండ్ వేటు వేసింది. కాగా, రాజస్థాన్‌లోని ఖాళీగా ఉన్న మొత్తం 7 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. జుంఝును, దౌసా, డియోలి-ఉనియారా, ఖిన్వ్‌సర్, చోరాసి, సాలంబెర్, రామ్‌గఢ్ స్థానాలకు ఈనెల 13న ఎన్నికలు నిర్వహించనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. రాజస్థాన్‌తోపాటు దేశంలో ఖాళీగా ఉన్న మరికొన్ని అసెంబ్లీ స్థానాలకు కూడా నవంబర్ 13న ఎన్నికలు జరగనున్నాయి.

# అమెరికా రాజకీయాల్లో కొత్త శక్తి

- అనూహ్యంగా పైకి వచ్చిన ఎలెన్ మస్క్



**వాషింగ్టన్, నవంబర్ 7 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్ష ఎన్నికలను మస్క్ శాసించాడనటం అతిశయోక్తి కాదేమో. ఇప్పుడెక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. మస్క్ ప్రొఫైల్‌లో మాత్రం కొత్త ట్యాగ్ యాడ్ అవ్వడం పక్కాగా కనిపిస్తోంది. అమెరికా రాజకీయాల్లో మస్క్ మార్క్ మొదలుకానుంది. ఆయన తనకున్న ఫాలోయింగ్‌తో పాటు ఇతర పద్దతుల ద్వారా ట్రంప్ గులుపు లక్ష్యంగా పనచేశారని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో కొత్త స్టార్‌గా ఎలాన్ మస్క్ ఆవిర్భవించాడని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పేర్కొనడం విశేషం. అసలు హాఫ్ డెమొక్రట్, హాఫ్ రిపబ్లికన్‌ను అని కొన్నేళ్ల కిందట చెప్పుకొన్న మస్క్ ఇప్పుడు పూర్తిగా ట్రంప్ పక్షం వహించారు. అసలు 2016, 2020 ఎన్నికల్లో డెమొక్రట్ల పక్షానే మస్క్ నిలిచారు. కానీ, బైడెన్ కార్యవర్గంతో ఆయనకు విభేదాల కారనంగా ట్రంప్ వైపు మొగ్గు చూపారు. మస్క్ మొదటి నుంచీ ట్రంప్‌నకు వ్యతిరేకి. 2016 తర్వాత ఒకసారి 'అధ్యక్షుడిగా ఆయన సరైన వ్యక్తి కాదు' అని వ్యాఖ్యానించారు. 2022 మొదట్లో కూడా ట్రంప్ మళ్లీ ఎన్నికల్లో నిలబడకూడదని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. ట్రంప్ పాలనలో నిత్యం చాలా హైడ్రామా ఉంటుందన్నారు. కానీ, మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేశాక ఇద్దరి మధ్య సంబంధాల్లో మార్పు వచ్చింది. అప్పటికే ట్రంప్‌ను సోషల్ మీడియాలు వెలివేశాయి. ఆ సమయంలో మస్క్ ఆయన్ను ఎక్స్ లోకి తిరిగి ఆహ్వానించారు. ట్రంప్ అకౌంట్‌ను పునరుద్ధరించారు. మస్క్ సాధారణంగా తాను తటస్థంగా ఉంటానని చెబుతుంటారు. కొవిడ్ సమయంలో బైడెన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన పరిపాలన తీరు, పాలసీలు కొన్ని మస్క్‌కు నచ్చలేదు. వీటిని అతడు బహిరంగంగానే తప్పు పట్టాడు. దీంతో విభేదాలకు బీజం పడింది. 2021లో శ్వేతసౌధంలో విద్యుత్తు వాహనాలపై ఓ సదస్సు జరిగింది. దీనికి అమెరికాలోని పెద్ద కంపెనీ టెస్లాను ఆహ్వానించలేదు. దేశంలో 74శాతం విద్యుత్తు వాహనాలు టెస్లావే. 2021 సెప్టెంబర్లో మస్క్ కంపెనీ స్పేస్ఎక్స్ పౌర అంతరిక్ష యాత్రను విజయవంతంగా చేపట్టింది. బైడెన్ తప్ప అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు. తాము అనుకున్నది చేయడం సాధ్యం కావడంలేదని మస్క్ ఓ సందర్భంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2022లో డెమోక్రటిక్ పార్టీ విభజనకారులకు నిలయమని, అది విద్వేష పూరితమైన పార్టీ అని అభివర్ణించారు. అందుకే తాను రిపబ్లికన్ల వైపు మారిపోతున్నట్లు చెప్పారు. అందుకే దేశాన్ని రక్షించేందుకు ట్రంప్‌నకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కమలాహారిస్ విజయం సాధిస్తే ఎక్స్‌ను మూసేయిస్తుందని ఆరోపించారు. మస్క్ మొత్తం ఆరు కంపెనీలు నిర్వహిస్తున్నారు. ఇవి ఆయా రంగాల్లో సృజనాత్మకంగా పనిచేసేవే. ముఖ్యంగా టెస్లా, స్పేస్ ఎక్స్, న్యూరాలింక్ కంపెనీలపై ప్రభుత్వ నిబంధనల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈనేపథ్యంలో ట్రంప్‌తో ఉన్న సంబంధాలను వాడుకొని కంపెనీలపై ప్రభుత్వ ఏజెన్సీల నిబంధనల సడలింపులు, ఒత్తిడిని ఆయన తగ్గించుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మీడియా, టెక్నాలజీలతో పాటు ఉన్నతరంగాల ప్రముఖుల పట్ల జోబైడెన్ వ్యవహరిస్తున్న తీరుపై పలుమార్లు ఎలాన్ మస్క్ బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ప్రజల్లో ట్రంప్‌పై ఉన్న వ్యతిరేకతను సైతం అనుకూలంగా మార్చేలా మస్క్ తన వ్యూహ, ప్రతివ్యూహాలతో ఆకట్టుకున్నారు. అలాగే ట్రంప్ గెలిస్తే కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సూపర్ సక్సెస్ అయ్యారు. అలాగే ప్రపంచకుబేరుల జాబితాలో మస్క్ ముందు వరుసలో ఉండడం, ఆకట్టుకునేలా మాట్లాడం కూడా ట్రంప్‌నకు అనుకూలంగా పనిచేశాయి.

## ఆస్తికోసం కొడుకుతో కలిసి తల్లి, సోదరి హత్య

**భువనేశ్వర్, నవంబర్ 7 (జనంసాక్షి) :** ఆస్తి కోసం ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. కొడుకుతో కలిసి వృద్ధురాలైన తల్లి, సోదరిని హత్య చేశాడు. అగ్నిప్రమాదంలో వారు చనిపోయినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం తెలియడంతో నిందితులు అరెస్ట్ అయ్యారు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 5న రాత్రి వేళ హటాపాడా ప్రాంతంలోని బిల్డింగ్ మొదటి అంతస్తులో మంటలు, పొగలు రావడాన్ని స్థానికులు గమనించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అక్కడ నివసిస్తున్న 90 ఏళ్ల స్నేహలత దీక్షిత్, ఆమె కుమార్తె అయిన 62 ఏళ్ల సాయిరేంద్రి దీక్షిత్ కాలిన మృతదేహాలను గుర్తించారు. అసహజ మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆస్తి తగాదాల నేపథ్యంలో పక్కా ప్లాన్‌తో ఇద్దరు మహిళల హత్య జరిగినట్లు పోలీసులు తెలుసుకున్నారు. స్నేహలత దీక్షిత్ కుమారుడు జగన్నాథ్ తన కుమారుడు సంకేత్‌తో కలిసి తల్లి, సోదరి గొంతునొక్కి హత్య చేశారని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాత వారి మృతదేహాలకు నిప్పుపెట్టి అగ్నిప్రమాదంలో చనిపోయినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించారని చెప్పారు. స్నేహలత చిన్న కూతురు ఇంద్రాణి ఫిర్యాదు ఆధారంగా హతురాలి కొడుకు, మనవడ్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి



**బెంగళూరు, నవంబర్ 7 (జనంసాక్షి) :** బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు. అయితే, ఆ టైంలో ఎలాంటి భద్రత లేకుండా సాధారణ పౌరుల్లా అక్కడ మొత్తం కలియతిరగడం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు పలు సందర్భాల్లోనూ వీరు సిలికాన్ సిటీలో సందడి చేశారు.

### ఆలయంలో రూ.78 లక్షల విలువైన
## బంగారు నగల చోరీ



**అహ్మదాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి) :** పురాతన ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారికి చెందిన రూ.78 లక్షల విలువైన బంగారు నగలను ఒక వ్యక్తి దొంగిలించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 28న పావగఢ్ కొండలపై ఉన్న పురాతన మహాకాళి దేవి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయం గర్భగుడిలోకి ప్రవేశించిన దొంగ రూ. 78 లక్షల విలువైన ఆరు బంగారు హారాలు, బంగారు పూతపూసిన రెండు వస్తువులు అపహరించాడు. కాగా, ఆలయ సిబ్బంది నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ చోరీపై స్పందించారు. గుడితో పాటు పరిసర ప్రాంతాల్లోని 150కుపైగా సీసీటీవీల ఫుటేజ్‌ను పరిశీలించారు. దొంగతనం ముందు రోజు ఒక వ్యక్తి బైక్‌పై అనుమానాస్పదంగా ఆలయం వద్ద సంచరించడాన్ని గమనించారు. సూరత్‌కు చెందిన విదుర్‌భాయ్ వాసవగా గుర్తించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఇంటి నుంచి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. చోరీ చేసిన ఆలయ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఆలయం హాల్‌లోని వెంటిలేటర్ నుంచి గర్భగుడిలోకి ప్రవేశించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
08.11.2024

## సంక్షిప్తంగా..



### మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మన నాయకులు

**కామారెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము విస్తృతప్రచారం**

**పిట్లం,నవంబర్07(జనంసాక్షి)** మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా గురువారం నాందేడ్, దెగ్లూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ పార్టీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి సంతు అంబాడి తరుపున కామారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల రాము పాల్గొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల కంటే ముందు జాబితాను విడుదల చేసి,ప్రచారం మొదలు పెట్టినట్లు తెలిపారు.నాందేడ్ లోక్ సభ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న తెలుస్తాయని తెలిపారు. బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల విక్రయించాలి

**ముత్తారం ఏపిఎం పద్మ...**



**ముత్తారం (జనంసాక్షి)**రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే విక్రయించుకోవాలని ఏపిఎం పద్మ అన్నారు. గురువారం మచ్చుపేట, మైదం బండ, హరిపురం, ముత్తారం గ్రామాలలో ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ పి ఎం పద్మ ప్రారంభించారు సి సి లు తిరుపతి, రాజ్యలక్ష్మి, రాధిక, మల్లేష్, కవిత నాయకులు వేల్పూరి సంపత్ రావు, పేగడ కుమార్,సది,సి ఏ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఎడపల్లి(జనంసాక్షి):** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్ధిదారులకు మొత్తం సుమారు ఐదున్నర లక్ష రూపాయలు అందించడం జరిగింది. మాజీ ఎంపీటీసీ సూరిబాబు, గ్రామస్తులు మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

### అమరవీరుల స్మారక వారోత్సవాలు

**బోధన్(జనంసాక్షి):** భారత దేశంలో విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఎంతో మంది విప్లవకారులు తమ అమూల్యమైన నిండు ప్రాణాలను అర్పించారని వారందరినీ స్మరిస్తూ నవంబర్ 1 నుండి వారం రోజులపాటు సంస్మరణ వారోత్సవాలను జరపాలని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాన్ని బోధన్ పట్టణంలోని తట్టికోటలో ఘనంగా నిర్వహించారు.బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మండల కార్యదర్శి పడాల శంకర్, బి. సాయిలు, బి. నాగమణి, బి పాషా బేగం, డి.పోశెట్టి, అరుణ, రాజు, పోశెట్టి, సాయిలు, లక్ష్మి, శ్రీను, లక్ష్మన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సవాళ్లతో సహవాసం వైద్యవృత్తి





**విపత్కర పరిస్థితుల్లోనూ ధైర్యంగా ఉండాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రామగుండం వైద్య కళాశాలలో ఘనంగా వైట్‌కోట్ సేర్మనీ..**

**గోదావరిఖని, జనంసాక్షి:** వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రామగుండంలోని సిం గరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 3 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రం లోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చుని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని కలెక్టర్ వైద్య విద్యార్థులకు సూచించారు.సింగరేణి వైద్య కళాశాల నుంచి మొదటి బ్యాచ్ గా వచ్చే 150 మంది వైద్యులు ప్రపంచంలోనే నలుమూలల్లో ఎక్కడ ఉన్న ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ కళాశాలకు గర్వకారణంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తెలంగాణ రోల్ మోడల్

**సీఎం రేవంత్ సారధ్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి**

**ముఖ్యమంత్రికి 'వెలిచాల' పుట్టినరోజు శుభాకాంక్షలు**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 07 (జనంసాక్షి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా , క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని తెలిపారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు.

# సమస్యల వలయంలో 'ఖని' ప్రభుత్వాసుపత్రి

- పూర్తిగా విఫలమైన శానిటేషన్ వ్యవస్థ
- ఫార్మసీలో మందులు కరువు..
- 'ఎమ్మారై'స్కానింగ్‌ను ఏర్పాటు చేయాలి
- సూపరెంటెండెంట్‌ను వెంటనే మార్చాలి
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్



**గోదావరిఖని, జనంసాక్షి:**అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్ )రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఛలో సర్కారీ దావఖాన కార్యక్రమం పేరిట గోదావరిఖని ప్రభుత్వం ఆసుపత్రిని గురువారం ఏఐవైఎఫ్ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ "గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కరించాలంటే కొత్త సూపరిండెంట్ ని నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిని సందర్శిస్తున్న క్రమంలో ఆసుపత్రిలో సానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని రోగులకు వాడుతున్న దూదిని సర్జరీల నుండి తీస్తున్న దూదిని ఓపెన్ గా పెట్టడం ద్వారా ఈగలు ముసిరి రోగులతో వచ్చే వారికి కూడా రోగం వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఓపి అనంతరం రోగులు ఫార్మసీ కి వెళ్తే అక్కడ మందులు లేవంటూ బయట కొనుక్కోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం సరికాదని కచ్చితంగా పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఓపి రూములను సందర్శిస్తున్న క్రమంలో ఎక్కువగా జూనియర్ డాక్టర్ల పర్యవేక్షణ జరుగుతుందని సీనియర్ డాక్టర్లు కూడా ఓపిలో కూర్చునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు డాక్టర్లు ఎమ్మారై స్కాన్ రాసినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే అనేక మంది పేద రోగులు ఆర్థికంగా లేక ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మారై స్కానింగ్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే మృతదేహాలను తరలించడానికి మార్చురి వాన్లను కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలోని మహిళా వార్డులలో మూత్రశాలలను ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోవడం ,నీటి సరఫరా లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని దానిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ఫిల్టర్లు పాడైపోయి రోగులకు వారితో వచ్చే అటెండర్లకు మంచినీటి కొరత ఏర్పడుతుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివకుమార్, ఆసాల నవీన్ , వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# మత్తుకు యువత దూరంగా ఉండాలి

**వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సులో ఎసిపి వెంకట రమణ**



**కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 07 (జనంసాక్షి)** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కరీంనగర్ రూరల్ ఎసిపి వెంకట రమణ అన్నారు. కొత్తపెల్లి మండల కేంద్రము లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపిలు వెంకట రమణ, మాధవిలు మాట్లాడుతూ ప్యాషన్ మోజులో పడి డ్రగ్స్ కు యువత బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, దీంతో బంగారు భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు అనేకం అని గుర్తు చేశారు. డ్రగ్స్ మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుతో అనేక అనర్థాలు జరుగుతాయని, దానికిబానిసైన వారు తాము ఏంచేస్తున్నామో అర్థం కానీ స్థితిలోకి వెళ్తారని తద్వారా సమాజంలో అసాంఘీక కార్యకలాపాలు, నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయని అన్నారు.డ్రగ్స్ మహమ్మారీని తరిమి కొట్టాలని ప్రతిజ్ఞ చేశారు. కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్నాలకు రూ.500 బోనస్

- ప్రతిపక్ష నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మానాలి ఠాగూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:**పాలకుర్తి మండలంలో బసంత్ నగర్ ఎయిర్ పోర్ట్ , రామారావ్ పల్లిలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రాజ్ ఠాగూర్ కు గెలిచినప్పటి నుంచి వడ్ల కొనుగోలులో గింజ కట్టింగ్ లేకుండా చూసామన్నారు.. దాన్య కొనుగోలు కేంద్రాల్లో గాని, మిల్లుల్లో గాని ధాన్యంలో కోత విధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని , అలాగే కేంద్రాల్లో 41 కిలోలు మాత్రమే ధాన్యాన్ని తూకం వేయాలని అధికంగా తూకం వేసినా కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో క్వింటాలుకు పది, పన్నెండు కిలోల వరకు వడ్లు కటింగ్ చేశారన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కటింగ్ మాటే ఉండదని స్పష్టం చేశారు. ప్రతీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాక వారికి వెంటనే రశీదులు ఇవ్వాలని, ఈ ప్రక్రియలో మిల్లర్లకు రైతులకు ఎలాంటి సంబందం లేకుండా చూడాలని ఆధికారులు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, సంబంధిత అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడండి

- రక్తం కొరతతో తలసేమియా వ్యాధిగ్రస్థులకు తీవ్రఇబ్బందులు
- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి పురపాలక సంఘం,కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,20 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇం దుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ రావడం జరుగుతుందని,యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు, కొడిశాల శివకుమార్ పాల్గొన్నారు.



### మృతిచెందిన హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత..

**రామగుండం సీపీ శ్రీనివాస్..**

గోదావరిఖని, జనంసాక్షి:పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోం గార్డ్స్ బి. శ్యామ్ కుమార్ -921, బి. వెంకటేశం -116,కె. నగేష్ -207,ఎం. ఏ ఫెరోజ్ ఖాన్ -667 లకు తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున మంజూరైన చెక్ లను రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు వారి కార్యాలయంలో హోంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, హోంగార్డ్స్ ఆర్ ఐ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రంగా కులగణన సర్వే

**కుటుంబ పూర్తి సమాచారాన్ని సేకరించాలి**

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** సామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి సమాచారం సేకరించాలని, సర్వే లో ఆయా కుటుంబాలు అందించే వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు .సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 గృహాలను సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరెటర్స్, సూపర్వైజర్ ల వివరాలను అంతకుముందు కలెక్టర్ వివరించారు. తొలుత జిల్లాలో కొనుగోలు చేస్తున్న ధాన్యం పంట వివరాలను కలెక్టర్ వివరిస్తూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారుజఅంతకుముందు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శిం చారు. అనంతరం ఇంటింటి సర్వేను పరిశీలించారు.అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసంఫరాల అధికారి నరసిం హారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని, జిల్లా గిరిజన సం క్షేమ అధికారిని రజిత, స్థానిక తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇతర అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపారానికి కాదు.. ఆపేరుతో గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

కోల్పోతారని అన్నారు. భాజపా లోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్స్‌ల్టెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు.

# కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని తల్లి కిడ్నాప్

- కొడుముంజలో ఓ కాంట్రాక్టర్ దుశ్చర్య
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని అతడి తల్లిని కాంట్రాక్టర్ కిడ్నాప్ చేసిన సంఘటన వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజలో కలకలం రేపింది. బాధితుడు భార్య,తల్లిపై దాడి చేసి తల్లిని బలవంతంగా కార్లో ఎక్కించుకొని తీసుకెల్లారు. కిడ్నాప్ గురైన మహిళ మనవడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కోసం గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్, అతడి సోదరుడు ఛత్తీసుగడ్ లో కూలీలుగా పనిచేస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన లాల్ దేవకర్ వద్ద చెరుకు కోత కోసం శ్రీనివాస్ రూ 3.80 లక్షలు తీసుకున్నాడు. కూలీలు పనులకు రాకపోవడంతో దేవకర్, శ్రీనివాస్ మధ్య పలుమార్లు పంచాయతీ నిర్వహించుకోగా వా గ్వాదం చోటు చేసుకుంది. డబ్బులు చెల్లించడంలో శ్రీ నివాస్ స్పందిం చడం లేదని దే వకర్ అతడి మను షులు బుధవారం శ్రీనివాస్ స్వగ్రా మానికి వచ్చారు. శ్రీనివాస్ భార్య సోని అతడి తల్లి పై దాడి చేశారు. డబ్బుల విషయం తమకు తెలి యదని శ్రీనివాస్ ఇక్కడ లేదని చెప్పిన వారు వినిపించుకోలేదు. సోనీని తీసుకెళ్లడానికి ప్రయత్నించగా ఆమె తప్పించుకొని పక్కింట్లో వెళ్లి తలుపు వేసి దాక్కుంది. దీంతో శ్రీనివాస్ తల్లి బీమాబాయిని బలవంతంగా కార్లో ఎక్కించి తీసుకెళ్లారు. బీమా భాయ్ మనవడు వెంకటేష్ తన నానమ్మను కిడ్నాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు . మహారాష్ట్ర వెళ్లి బీమాబాయిని దేవకర్ ను వేములవాడకు తీసుకొస్తున్నట్లు సమాచారం. కాగా దేవాకర్, శ్రీనివాసులు బంధువులు అవుతారంటూ పోలీసులు చెబుతున్నప్పటికీ బీమాబాయి మనవడు తమకు చుట్టాలు ఎవరు లేరంటున్నారు. బీమా భాయ్ శ్రీనివాస్ దేవకర్ వస్తే అసలు విషయం బయటకు రానుంది.

# ఉద్యమకారులను దగా చేసిన బీఆర్ఎస్

**మహా పాదయాత్ర పోస్టర్ అవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 07 (జనంసాక్షి) :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేయగా, రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తోందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27, 28, తేదీల్లో కరీంనగర్ లోని అమరవీరుల స్థూపం నుంచి వేములవాడ మహాదేవుని ఆలయం వరకు నిర్వహించతలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ ను ఆయన ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసిందని విమర్శించారు. అన్ని విధాలుగా ఉద్యమకారులను దగా చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి సముచితరీతిలో గౌరవిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూ.చ తప్పకుండానెరవేరుస్తుందని, భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న, కంజర్ల రేణుక, భార్గవి, ఫోరం మండలాల అధ్యక్షులు దేవునూరి అంకూస్, గోశెట్టి సంజీవ్, బట్టి చంద్రమౌళి, భూమ సదానందం, కె. విద్యాసాగర్, తాటిపల్లి శంకర్, నాయకులు మామిడి మొగిలి, చొప్పరి సుధాకర్, తార, మామిడి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# టీ20లో ఓపెనర్‌గా సంజూ



## సౌతాఫ్రికాతో తొలి టీ20 సిరీస్‌కు సిద్ధమవుతోన్న టీమిండియా



సౌతాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత టీ20 టీమ్.. ఈ సిరీస్ కోసం ఇప్పటికే సౌతాఫ్రికా గడ్డపై అడుగుపెట్టింది. దర్బన్ వేదికగా శుక్రవారం రాత్రి 8.30 గంటలకు ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో ఈ నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు తెరలేవనుంది. ఇప్పటికే కుర్రాళ్లతో కూడిన టీమిండియా ఈ సిరీస్ కోసం సన్నదమవుతోంది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ తర్వాత ఇరు జట్లు మరోసారి తలపడుతున్నాయి. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సీనియర్ టీమ్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆసీస్ పర్యటనకు సిద్ధమవుతుండగా.. కుర్రాళ్లతో కూడిన జట్టుకు ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఐపీఎల్‌లో సత్తా చాటిన కుర్రాళ్లతో కూడిన ఈ జట్టులో తుది జట్టులో ఎవరికి చోటు దక్కుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మతో పాటు వెటరన్ వికెట్ సంజూ శాంసన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. బంగ్లాదేశ్‌తో సొంతగడ్డపై జరిగిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్.. ఓపెనర్‌గా సత్తా చాటాడు. హైదరాబాద్ టీ20లో సెంచరీ సాధించాడు. దాంతో అతన్నే ఓపెనర్‌గా కొనసాగించే అవకాశం ఉంది. ఫస్ట్ డౌన్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆడనుండగా.. నాలుగో స్థానంలో తెలుగు తేజం తిలక్ వర్మకు చోటు దక్కనుంది. అయితే బౌలింగ్ సామర్థ్యం కలిగిన రమణ్‌దీప్ సింగ్ తీసుకోవాలనుకుంటే మాత్రం తిలక్ వర్మ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఐదో స్థానంలో రింకూ సింగ్, ఆరో స్థానంలో హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కనుంది. రవి బిష్ణోయ్ మరోసారి బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి. పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే సౌతాఫ్రికా గడ్డపై టీమిండియా ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. అర్ష్‌దీప్ సింగ్, యశ్ దయాల్, ఆకాశ్ దీప్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగితే మాత్రం యశ్ దయాల్ స్థానంలో రవి బిష్ణోయ్ ఆడుతాడు.

సౌతాఫ్రికాతో తొలి టీ20కి భారత తుది జట్టు (అంచనా) అభిషేక్ వర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ/రమణ్‌దీప్ సింగ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, యశ్ దయాల్/రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్.

భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రమన్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయ్‌కుమార్ వైశాక్, ఆవేశ్ ఖాన్, యశ్ దయాల్.

# మహ్మద్ షమీని దక్కించుకోండి

## ఆర్సీబీ యాజమాన్యానికి డివిలియర్స్ సూచన



ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-2025 మెగా వేలం నేపథ్యంలో సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) రిటెన్షన్ జాబితా బాగానే ఉందని.. అయితే వేలంపాటలో అనుసరించే వ్యూహాల పైనే అంతా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాడు. విరాట్ కోహ్లి జట్టుతోనే ఉండటం సంతోషకరమన్న ఏబీడీ.. చహల్‌ను కూడా తిరిగి తీసుకువస్తే జట్టు మరింత బలోపేతమవుతుందన్నాడు. కాగా నవంబరు 24, 25 తేదీల్లో సౌదీ అరేబియాలోని జిద్దా నగరంలో మెగా వేలం జరుగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పది ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. ఇక ఆర్సీబీ తమ స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి(రూ. 21 కోట్లు)తో పాటు రజత్ పాటిదార్(రూ. 11 కోట్లు), యశ్ దయాళ్(రూ. 5 కోట్లు)లను రిటైన్ చేసుకుంది. ఈ క్రమంలో రిటెన్షన్ పోగా.. ఆర్సీబీ పర్సులో ఇంకా రూ. 83 కోట్లు మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ వేలంలో ఆర్సీబీ అనుసరించాల్సిన వ్యూహాలపై తన అభిప్రాయాలు పంచుకున్నాడు. "నేనైతే ఈ నలుగురు ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇస్తాను. యజువేంద్ర చహల్, కగిసో రబడ, భువనేశ్వర్ కుమార్, రవిచంద్రన్ అశ్విన్... ఈ నలుగురిని కొనుగోలు చేసిన తర్వాత పర్సులో ఎంత మిగిలిందన్న అంశం ఆధారంగా మిగతా ప్లేయర్లను ప్లాన్ చేసుకోవాలి. ఒకవేళ మీకు రబడను కొనేంత సొమ్ము లేకపోతే.. మహ్మద్ షమీని దక్కించుకోండి" అని డివిలియర్స్ ఆర్సీబీ యాజమాన్యానికి సూచించాడు. కాగా సుదీర్ఘకాలం పాటు తమతో కొనసాగిన భారత మణికట్టు స్పిన్నర్ చహల్‌ను 2022లో ఆర్సీబీ వదిలేసిన విషయం తెలిసిందే. అయితే, అదే ఏడాది రాజస్తాన్ రాయల్స్ చహల్‌ను కొనుక్కోగా.. అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచి పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. ఇక ఇప్పటి వరకు మొత్తంగా 160 మ్యాచ్‌లు ఆడి క్యాష్ రిచ్ లీగ్‌లో అత్యధిక వికెట్లు(295) తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు చహల్. ఈ నేపథ్యంలో చహల్‌ను ఆర్సీబీ మళ్లీ తిరిగి జట్టులో చేర్చుకుంటే అద్భుత ఫలితాలు ఉంటాయని ఆ టీమ్ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. కాగా ఆర్సీబీ ఇంతవరకు ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. ఈ ఏడాది ప్లే ఆఫ్స్‌కు చేరినా.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టింది.

# శ్రేయాస్ డబుల్ సెంచరీ

## అయ్యర్ ఒడిశా బౌలర్లను ఉతికిఆరేశాడు

రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా గ్రూప్-ఏ మ్యాచ్‌లో ముంబై తరపున బరిలోకి దిగిన శ్రేయాస్ అయ్యర్ డబుల్ సెంచరీ సాధించాడు. శరద్ పవార్ క్రికెట్ అకాడమీ మైదానంలో జరిగే ఈ మ్యాచ్‌లో ముంబై, ఒడిశా జట్లు అమీతుమీ తేల్చుకుంటున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఒడిశా.. తొలుత ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ముంబై తరపున అంగ్రిష్ రఘువంశీ(92) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సిద్దేశ్ లాడ్ సెంచరీ సాధించగా, ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. ఆరంభం నుంచి దూకుడుగా బ్యాటింగ్ చేసిన అయ్యర్.. ఒడిశా బౌలర్లను ఉతికిఆరేశాడు. తొలి రోజే సెంచరీ సాధించాడు. ఆ తర్వాత 152 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రెండో రోజు ఆట ప్రారంభించిన శ్రేయాస్ అయ్యర్.. కేవలం 200 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేయడం విశేషం. అయ్యర్ 209 బంతుల్లో 8 సిక్సర్లు, 22 ఫోర్ల సాయంతో 207 పరుగులతో అజేయంగా నిలిచాడు. 107 ఓవర్లు ముగిసేసరికి ముంబై మూడు వికెట్ల నష్టానికి 464 పరుగులు చేసింది. టీమిండియా తరుపున 14 టెస్టులు ఆడిన శ్రేయాస్ అయ్యర్ ఒక సెంచరీతో 811 పరుగులు చేశాడు. భారత టెస్టు జట్టుకు దూరమైన అయ్యర్.. గతంలో దేశవాళీ క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించి మరోసారి భారత జట్టులోకి పునరాగమనం చేసిన సంగతి తెలిసిందే. కాగా, ఈ నెలాఖరు నుంచి జరగబోయే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి కూడా అయ్యర్‌ను ఎంపిక చేయలేదు టీమ్ మేనేజ్‌మెంట్. అయితే సీనియర్లందరూ న్యూజిలాండ్ సిరీస్‌లో పేలవ ఫామ్ చూపించడంతో.. అయ్యర్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే భారత జట్టులో మళ్లీ ఎంపిక అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఇక శ్రేయాస్ అయ్యర్ ఈ ఏడాది రంజీ ట్రోఫీ అత్యధిక రన్స్ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. 4 ఇన్నింగ్స్‌లలో 405 పరుగులు చేసిన అయ్యర్.. 101 యావరేజ్‌తో రెండు సెంచరీలు సాధించి.. 233 అత్యధిక స్కోర్ నమోదు చేశాడు.

# ఇంగ్లండ్‌పై విండీస్ సంచలన విజయం

## వెస్టిండీస్ 2-1తో వన్డేల సిరీస్ కైవసం



సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. గురువారం జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ స్టార్ క్రికెటర్ బ్రాండన్ కింగ్ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. బౌండరీ లైన్ వద్ద అద్భుతమైన క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఆహా.. ఏమీ క్యాచ్ అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. బ్రాండన్ కింగ్ స్టన్నింగ్ క్యాచ్‌కు ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్(108 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 74) పెవిలియన్ చేరాడు. మాథ్యూ ఫోర్డే వేసిన 41వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా లెంగ్త్‌లో వేయగా.. ఫిల్ సాల్ట్ డీప్ మిడ్ వికెట్ దిశగా భారీ షాట్ ఆడాడు. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న బ్రాండన్ కింగ్ వెనక్కి వంగి అద్భుతంగా బంతిని అందుకున్నాడు. సమన్వయం కోల్పోవడంతో చాకచక్యంగా సమీపంగా ఉన్న అల్జారీ జోసెఫ్‌కు బంతిని అందించాడు. అతను ఏ తప్పిదం చేయకుండా క్యాచ్‌ను పూర్తి చేశాడు. ఈ స్టన్నింగ్ క్యాచ్‌కు ఫిల్ సాల్ట్ బిత్తరపోయాడు. సెంచరీ దిశగా సాగిన అతని ఇన్నింగ్స్‌కు బ్రేక్ పడింది. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 263 పరుగులే చేసింది. ఫిల్ సాల్ట్‌తో పాటు డాన్ మౌస్లీ(70 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో జోఫ్రా ఆర్చర్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 38 నాటౌట్) మెరుపులు మెరిపించారు. వెస్టిండీస్ బౌలర్లలో మాథ్యూ ఫోర్డే(3/35) మూడు వికెట్లు తీయగా.. రోమారియో షెఫర్డ్(2/33), అల్జారీ జోసెఫ్(2/45) రెండేసి వికెట్లు పడగొట్టారు. రోస్టన్ చేజ్(1/42) ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన వెస్టిండీస్ 43 ఓవర్లలోనే 2 వికెట్లకు 267 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. బ్రాండన్ కింగ్(117 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 102), కీసీ కార్టీ(114 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 128 నాటౌట్) సెంచరీలతో వెస్టిండీస్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇంగ్లండ్ బౌలర్లలో రీస్ టోప్లీ, జామీ ఓవర్టన్ తలో వికెట్ తీసారు. స్టన్నింగ్ క్యాచ్‌తో పాటు సెంచరీతో చెలరేగిన బ్రాండన్ కింగ్‌కే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ

# భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



- నిర్మాణంలో నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు నవంబర్ 7(జనంసాక్షి) :** వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ భవన నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నూతనంగా నిర్మిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లా డుతూ నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ధారాసింగ్ , పట్లోళ్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో లక్ష్యాన్ని సాధించుకోవాలి

## ఇండియన్ రిజినల్ పాస్‌పోర్టు అధికారి స్నేహజ



**మొయినాబాద్, నవంబర్ 7(జనంసాక్షి) :** విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని గోల్గా చేసుకోని పట్టుదలతో సాధించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇండియన్ రిజినల్ పాస్పోర్టు అధికారి స్నేహజ పేర్కొన్నారు. మూడు రోజులుగా ఎన్టిఆర్ విద్యా సంస్థల్లో కొనసాగుతున్న స్పోర్ట్స్ మీట్ ఉత్సవాలు బుధవారం మూడవ రోజు ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్నేహజ పాల్గొని బహుమతులు, షీల్డ్ ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో అబద్దాలు అధికం అయ్యాయని సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరచాలని సూచించారు. సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో పాలుపంచుకోని తిరగగలిగినప్పుడే దైర్యంగా దేనినైనా ఎదిరించగలరని పేర్కొన్నారు. క్రీడల పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోని ఓటమని పొందిన విద్యార్థులు గెలుపు కోసం లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. మూడు రోజుల పాటు జిల్లాస్థాయి స్పోర్ట్స్ నిర్వహించిన యజామాన్యాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జోజిరెడ్డి, శ్రీనివాస్, సినిమా యాక్టర్ విక్రమాదిత్య, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



**చిన్న చిన్న కాంట్రాక్టర్లకు సైతం టెండర్లను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం జీఓ జారీచేసింది. కానీ అలాంటి జీఓలను అధికారులు బుట్టదాఖలు చేస్తున్న పరిస్థితి కనపడుతోంది.**

## హెచ్‌ఎండిఏలో అర్బన్ ఫారెస్ట్రీలో

# వారిద్దరే

## అనుకూలంగా నియమ నిబంధనలు.. ఐదేళ్లుగా టెండర్లు

- చిన్నాచితకా కాంట్రాక్టర్లను బేఖాతరు చేస్తున్న అధికారులు
- విత్తనాల బ్యాగుల వేలంలో గోల్‌మాల్..!?
- హెచ్‌ఎండిఏ ఖజానాకు ప్రతియేటా భారీమొత్తంలో నష్టం

**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి)**

బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, ట్రీ పార్కులు, కాలనీ పార్కులు, గార్డెన్‌ల వంటి వివిధ రకాల ప్లాంటేషన్ నమూనాలను పెంచడం ద్వారా పచ్చదనం కింద ఖాళీ స్థలాలను తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్రీ వింగ్‌లో గత 5 సంవత్సరాలుగా ఇద్దరే ఇద్దరు కాంట్రాక్టర్లు రాజ్యమేలుతున్నారు. అర్బన్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా నర్సరీల మొక్కల పెంపకం కోసం పాలిథిన్ కవర్స్‌ను వాడుతుంటారు. కొన్ని లక్షల్లో విత్తనాలు నాటుతారు. కాబట్టి విత్తనాల బ్యాగులు కూడా లక్షల్లో అవసరం అవుతుంటాయి. ఈ విత్తనాల బ్యాగుల కోసం హెచ్‌ఎండిఏ టెండర్లను పిలుస్తుంది. ఈ టెండర్ల కోసం అనేక మంది కాంట్రాక్టర్లు బిడ్స్ వేస్తుంటారు. కానీ ఈ శాఖలో మాత్రం కేవలం ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమే టెండర్లలో పాల్గొంటారు. వారికి మాత్రమే ఆ టెండర్లు వస్తుంటాయి. ఇలా గత 5 సంవత్సరాలుగా కేవలం ఆ ఇద్దరు మాత్రమే టెండర్లను దక్కించుకుంటున్నారంటే విత్తనాల బ్యాగుల టెండర్లలో జరిగే గోల్‌మాల్ ఎవరికీ అంతుచిక్కడం లేదు.

### అనుకూలంగా రూల్స్ ఛేంజ్

ఈ టెండర్లను దక్కించుకోవాలని గత 5 సంవత్సరాలుగా అనేక మంది చిన్నచితక గుత్తేదారులు ప్రయత్నిస్తున్నారు. వారికి కూడా పెద్ద పెద్ద గుత్తేదారులు ఉండే పత్రాలు, నర్సరీ స్థలాలు, ట్రేడింగ్స్, అన్ని అనుమతులు ఉంటాయి. కానీ వీరు మాత్రం ఆ టెండర్లను దక్కించుకోలేరు. అసలు పాల్గొనలేరు కూడా. ఎందుకిలా అని ఆరా తీస్తే అవినీతి పచ్చ కాగితాలకు అలవాటుపడ్డ అధికారులు ఒక సంవత్సరంలో 200 టన్నుల బ్యాగులను సరఫరా చేసిన వారికి మాత్రమే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని కొత్త రూల్స్ చేశారు. ఎందుకంటే రాష్ట్రంలో 33 జిల్లాలలో ఏ ఒక్కరూ 200 టన్నుల బ్యాగులను సప్లై చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండరు. ఇదే అదనుగా భావించిన కొద్దిమంది అధికారులు రూల్స్‌ని బ్రేక్ చేసి 200 టన్నుల సప్లై సామర్థ్యం ఉన్నవారే బిడ్‌లో పాల్గొనటానికి అర్హులని తెలపడంతో కేవలం ఆ ఇద్దరు తప్పా మరెవ్వరూ టెండర్ వేయలేని పరిస్థితి ని కల్పించారు. ఐదారేళ్లుగా వారికే టెండర్ల పట్టం కడుతున్న పరిస్థితి ఉంది. దీనిద్వారా అనేక లక్షల రూపాయల్లో హెచ్‌ఎండిఏ ప్రతి సంవత్సరం నష్టపోతూ వస్తుంది.

### మిగులు బడ్జెట్ వద్దా..?

అనేక మంది కాంట్రాక్టర్లను ఆహ్వానించడం ద్వారా హెచ్‌ఎండిఏకి బడ్జెట్ మిగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుత కాంట్రాక్టర్లు ఇద్దరే కాబట్టి వారు ఒక కేజీకి 175 రూపాయలు కోడ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇంక ఎక్కువమందిని టెండర్ల కు ఆహ్వానిస్తే పోటీ పెరిగి కేజీకి 20 నుండి 30 రూపాయల వరకు తగ్గే అవకాశం ఉంటుంది. దీనిద్వారా హెచ్‌ఎండిఏకి బడ్జెట్ మిగిలి ప్రజాధనం వృథా కాకుండా ఉండే అవకాశం ఉంటుంది. అయితే పచ్చ కాగితాలకు అలవాటుపడ్డ అధికారుల్లో కాసింతయినా మార్పు వచ్చి ప్రజా ధనంను కాపాడుతారా.. ఇలాగే లూటీ చేస్తారో చూడాలి మరి..!

## ఫైర్ అయినా పర్వాలేదు..

# కార్మికులు జాగ్రత్త..!

- మనుషుల్లో దేవుడు " మనీష్ గిలాడ "
- ఆస్తుల కన్నా.. అప్పులు మిన్న
- కార్మికుల గుండెల్లో రియల్ హీరోగా ముద్ర





**నందిగామ, నవంబర్, 7,(జనం సాక్షి) :** తనకోసం బ్రతికేవాడు మనిషి.. జనం కోసం బ్రతికేవాడు మహా మనిషి.. ఆ మహా మనిషే జనంలో చత్రపతిగా వెలుగొందారని చరిత్ర చెబుతుంది. అచ్చం ఆ కోవకే చెందినవారు కాంసాన్ పరిశ్రమ ఎండి మనీష్ గిలాడ. నందిగామ మండల కేంద్రంలో బుధవారం మిడ్ నైట్ ప్రాంతంలో కాంసాన్ పరిశ్రమలోని హైజెనిక్ డైపర్ ప్లాంట్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు రేగాయి. గమనించిన సిబ్బంది వెంటనే ఎండి మనిషి గిలాడకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఫైర్ అయినా పర్వాలేదు మొదలు కార్మికులను బయటికి పంపండి అని, పక్క షెడ్లో వ్యాపించకుండ ట్రాన్స్ ఫార్మర్ మెయిన్ ఆఫ్ చేసి ఫైర్ అధికారులకు ఫోన్ చేయండి, నేనొస్తున్న అని ఆదేశించారు. వెంటనే సిబ్బంది అప్రమత్తమై బాస్ చెప్పినట్లుగానే చేశారు. క్రమక్రమంగా అగ్నికీలలు ఆకాశాన్ని నంటడండంతో అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలు అదుపులోకి తెచ్చాయి. కొన్ని గంటల వ్యవధిలోనే పరిశ్రమకు చేరుకున్న ఎండి మనిష్ గిలాడ కంటతడి తోనే కార్మికులందరూ సేఫా అంటూ సిబ్బందిని అడగ డం అక్కడున్న వారందరిలో చర్చనీయాంశమైంది. నందిగామలో కాంసాన్ పరిశ్రమ నిర్మించి వందలాది మందికి ఉపాధినిస్తూనే, సామాజిక సేవా కార్యక్రమాల్లో గుడులకు, బడులకు, అనాథ శరణాలయాలకు అపన్నహస్తం ఇస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. పరిశ్రమలో కార్మికులు భోజనం చేసిన తర్వాతనే తాను భుజించే అలవాటు ఉన్న మనీష్ గిలాడకు భగవంతుడు పూర్తి మనోధైర్యాన్ని ఇచ్చి ఆయన త్వరగా కోలుకునేలా దీవించమని పరిశ్రమ మహిళా కార్మికులు పూజలు చేస్తున్నారు. డబ్బు, ధర్పం ఉండి కూడ సాధారణ వ్యక్తిలా చలామణి అవుతూ కార్మికులను కన్నబిడ్డలా చూస్తూ ఎంతోమంది జీవితాలకు వెలుగునిస్తున్న మనీష్ గిలాడ నిజంగానే రియల్ హీరో..



# తళుక్కుమన్న జాన్వీకపూర్

**మధురానగర్ హనుమాన్ ఆలయంలో పూజలు**

**హైదరాబాద్, నవంబర్7 (జనంసాక్షి)** : దేవర బ్యూటీ జాన్వీ కపూర్ నగరంలో తళుక్కున మెరిసింది. అతి తక్కువ కాలంలోనే తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఓవైపు గ్లామరస్ పాత్రలు పోషిస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో మెరిసింది. ఇక ఇటీవలే యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది జాన్వీ. సినిమాల సంగతి పక్కన పెడితే జాన్వీకి భక్తి ఎక్కువే. అందుకే తన తల్లి పుట్టిన రోజు, అలాగే తన బర్త్ డే రోజున తప్పకుండా తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటుంది. ఇక ప్రస్తుతం రామ్ చరణ్ సినిమా కోసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే ఉంటోంది జూనియర్ శ్రీదేవి. షూటింగ్ నుంచి కాస్త విరామం, తీరికదొరికినప్పుడల్లా సిటీలోని గుళ్లను తిరగేస్తోంది అందాల తార. తాజాగా హైదరాబాద్ హనుమాన్ టెంపుల్‌లోనూ ప్రత్యేక పూజలు చేసింది జాన్వీ. తాజాగా గురువారం అమీర్ పేట దగ్గరలోని మధురానగర్ ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చింది జాన్వీ కపూర్. సుమారు అరగంట పాటు ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం ఈమెకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. జాన్వీ వచ్చిందని తెలిసి, గుడి దగ్గరకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది.

# పుస్తకాల తోపుడు బండి ఆగిపోయింది

- **సాధిక్ అలి ఇక లేరు!**




**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి)** : తోపుడు బండి సాధిక్ అలీ ఇక లేరు. ఆయన హైదరాబాద్‌లో గురువారం గుండెపోటుతో మృతి చెందారు. సాహిత్యరంగంలో ఆయన వంద ఊర్లు, వంద లైబ్రరీలు అన్న నినాదంతో తోపుడు బండిపై పుస్తకాలు పెట్టి అమ్మేది. బుక్ ఎగ్జిబిషన్ జరిగిన ప్రతిసారి ఆయన తోపుడు బండి ఎక్కడా అని పుస్తక ప్రియులు చూసేవారు. తోపుడు బండి సాదిక్‌గా ప్రసిద్ధి చెందిన సాదిక్ అలి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో మాస్టర్స్ చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కల్లూరు చెందిన సాధిక్ అలి పలు పత్రికల్లోనూ పని చేశారు. ఆయన వృత్తిలో ఉంటూనే తోపుడు బండిపై పుస్తకాలు అమ్మేవారు. ఆయన భార్య ఉష వ్యవసాయ శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన ఎంతో మంది విద్యార్థులకు పుస్తకాలను దగ్గర చేశారు. గిరిజన గ్రామాల్లో సాహిత్య చర్చలు, పుస్తక పరిచయాలు చేసేవారు. ఆయన మృతి పట్ల సాహితీ ప్రముఖులు నివాళ్లర్పించారు.



# అధికారుల నిర్లక్ష్యం
# హిందీ పండిట్ల కన్నీటి పర్యంతం!

## మూడు వారాల తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు తొలగింపు

- **ధ్రువపత్రాలు సరిగ్గా లేవనే పేరిట విద్యాశాఖ నిర్ణయం**
- **ఖమ్మం జిల్లాలో రోడ్డునపడ్డ ఉపాధ్యాయుల జీవితాలు**


**డీఎస్సీలో కొత్తగా ఉద్యోగాలు సాధించామనే సంతోషం పట్టుమని మూడు పదుల రోజులైనా గడపలేదు. వారం రోజుల్లో జీవితంలో మొదటి నెల జీతం తీసుకుంటున్నామనే ఆనందంలో ఉండగానే వారి ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న 24 రోజుల్లోనే అసలు ఆ ఉద్యోగాలకు మీరు అర్హులే కాదంటూ జిల్లా విద్యాశాఖ ఉద్యోగాలను తొలగిస్తూ ఉత్తర్వులను జారీచేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యాశాఖ తీరు ఏడు మంది ఉపాధ్యాయుల జీవితాలను రోడ్డుపాలు చేసింది.**

*ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :*

ఆ ఏడు మంది ఉపాధ్యాయులు గత 24 రోజులుగా వారికి కేటాయించిన పాఠశాలల్లో ఉద్యోగాలు చేస్తూ సంతోషంగా ఉంటున్నారు. ప్రతిరోజు లాగానే గురువారం పాఠశాలకు వెళ్లగా వారి స్థానంలో వేరొక ఉపాధ్యాయుడు ఉండటం చూసి అవాక్కయ్యారు. ఇదేమిటని ప్రశ్నించగా మీరు ఈ ఉద్యోగానికి అనర్హులు అంటూ టర్మినేషన్ లెటర్ చేతిలో పెట్టారు. అది చూసి లబోదిబోమంటూ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి బాధిత ఉపాధ్యాయులు పరుగులు పెట్టారు. తీరా ఇక్కడికి వస్తే చావు కబురు చల్లగా చెప్పారు. 'మీరు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నప్పుడే తప్పుగా దరఖాస్తు చేసుకున్నారు. మీరసలు అర్హులే కాదు' అంటూ తేల్చిచెప్పారు. ఉద్యోగం సాధించాలంటే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యా రాతలు ఉండాలని, అందుకు తగిన విధంగా మీకు సర్టిఫికెట్లు లేవని సెలవిచ్చారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో జరిగిన పొరపాటు వల్లే ఈ తప్పిదం జరిగిందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు డిఈఓ సోమశేఖర శర్మ. ఆ మాటలు విన్న ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక్కొక్కరిది ఒక్కొక్క కన్నీటి గాథ. ఆశపెట్టి ఉద్యోగంలోకి తీసుకొని, అధ:పాతాళానికి తొక్కారని వాపోయారు. నిజంగా తాము అర్హులం కాకపోతే వెరిఫికేషన్ సమయంలోనే చెప్పాల్సిందని, తీరా 24 రోజులు ఉద్యోగం చేసిన తర్వాత మొదటి సాలరీ అందుకుంటామన్న ఉత్సాహంతో ఉన్న తమకు పిడుగు లాంటి వార్త చెప్పడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**తప్పును పొక్కనివ్వద్దని అనుకున్నారా?**

ఏడుగురు ఉపాధ్యాయులను ఉద్యోగాల నుంచి తొలగించిన సంఘటన బయట ప్రపంచానికి తెలియకుండా సైలెంట్‌గా విషయాన్ని క్లోజ్ చేద్దామని భావించారు విద్యాశాఖ అధికారి. ఉపాధ్యాయులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే వారి ప్లేస్‌లలో ఇతర అర్హులకు తీసుకువచ్చి ఉంచారు. ఉదయం పాఠశాలకు వెళ్లగానే టర్మినేషన్ లెటర్ ఈ ఏడు మంది ఉపాధ్యాయుల చేతిలో పెట్టారు. ఇది ముమ్మాటికి డీఈఓ తప్పిదంగానే భావించాల్సి వస్తుంది. అసలు వెరిఫికేషన్ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోకుండా ఇలా ఏడు మంది జీవితాలను రోడ్డున పడేయటం ఆయన విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తెలుస్తోంది. ఇప్పటికే డీఎస్సీలో నాన్ లోకల్ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించారని అపవాదులు మూటగట్టుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలోనే మరో కొత్త వివాదం తెరమీదకి రావడం గమనార్హం..!



**తొలగించబడిన ఉపాధ్యాయుల వివరాలు :**

| | | |
|---|---|---|
| 1.మాయరి నాగేశ్వర్ రావు, | హిందిపండిట్ | మధిర సీపీఎస్ పాఠశాల |
| 2.సట్టు రామలింగయ్య | హిందీ పండిట్ | బానిగండ్లపాడు |
| 3.షేక్ నాగుల్ మీరా | హిందీ పండిట్ | వేంసూర్ మండలం కందుకూరు జెడిపిహెచ్ఎస్ |
| 4.దోర్నాల లావణ్య | హిందిపండిట్ | మధిర మండలం చిలుకూరు జెడిపిహెచ్ఎస్ |
| 5.తాటికొండ నాగలక్ష్మి | హిందీ పండిట్ | కూసుమంచి మండలం పాలేరు జెడిపిహెచ్ఎస్ |
| 6.తాటికొండ శ్రీదేవి | హిందీ పండిట్ | ఎర్రుపాలెం మండలం జెడిపిహెచ్ఎస్ రేమిడిచర్ల |
| 7.మొండేటి వెంకటరత్నం | హిందీ పండిట్ | కొణిజర్ల మండలం తుమ్మలపల్లి జెడిపిహెచ్ఎస్ |

### 'నాన్‌లోకల్' వివాదంపై విచారణ

ఖమ్మం జిల్లాలో డీఎస్సీ నియామకాల నేపథ్యంలో నాన్ లోకల్ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించిన సంఘటనపై ఆరోపణ రావడంతో విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగానే గురువారం ఏడు మంది ఉపాధ్యాయులను తొలగించడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు విద్యారంగం పరంగా ఎంతో మంచి పేరుంది. అలాంటి జిల్లా ప్రతిష్టను దెబ్బతీయడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంతో కీలక పాత్ర పోషించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై జిల్లా మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# విద్యార్థుల అస్వస్థతపై నిర్లక్ష్యం

- **గిరిజన సంక్షేమాధికారిపై వేటు**

**మంచిర్యాల, నవంబర్ 7 (జనంసాక్షి)** : మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం గంగారాంపై సస్పెన్షన్ వేటు పడింది. విధులను నిర్లక్ష్యం చేసినందుకుగాను ఆయనను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల పట్టణంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో 12 మంది విద్యార్థినులు బుధవారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాలేదు. ఈ అంశం రాష్ట్ర అధికార యంత్రాంగానికి తెలిసి వివరణ కోరగా వారిని తప్పుదోవ పట్టించేలా సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే అస్వస్థతకు గురైన 12 మంది విద్యార్థినులను ప్రభుత్వ దవాఖానలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు. వారంతా ప్రస్తుతం సురక్షితంగానే ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఫార్ములా ఇష్యూలో అసలు దోషీ రేవంతే

- **రూ.800 కోట్ల నుంచి 900 కోట్లు రాకుండా అడ్డుకున్నాడు**
- **రేవంత్‌ను జైలుకు పంపాలి : టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి)** : ఫార్ములా ఈ రేసు విషయంలో అసలు దోషి రేవంత్ రెడ్డి అని, ప్రస్తుతం రాష్ట్రానికి మున్సిపల్ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే.. రూ.50 కోట్లు నష్టపోవడానికి కారణమయ్యారని టీఎస్ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రానికి రావాల్సిన దాదాపు రూ. 800 కోట్ల నుంచి రూ.900 కోట్ల పెట్టుబడులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కావున రేవంత్‌పై చర్యలు తీసుకొని జైలుకు పంపాలన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఆసక్తి చూపించేలా వారికి అవగాహన కల్పించే ఉద్దేశంతో నాడు ఫార్ములా ఈ రేస్ నిర్వహించడానికి మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఎంత కష్టపడ్డారో.. రెన్యూయెబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నేను దగ్గరుండి చూశాన్నారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థను ఒప్పించి, ప్రమోటర్లను తీసుకొచ్చి విజయవంతంగా ఈవెంట్ నిర్వహించారు. మొట్టమొదటి ఫార్ములా ఈ రేస్ ఎక్కడ జరిగింది అంటే.. హైదరాబాద్ లోనే అని భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటాయి. అంతేకాదు ఈ మొబిలిటీ వీక్ పేరుతో కార్యక్రమాలుచేపట్టి ఎలక్ట్రిక్ వాహనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. అలాగే ఫార్ములా ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ ఇమేజ్ వచ్చింది. అంతర్జాతీయ ప్రముఖులు, సినీ, క్రీడారంగా ప్రముఖులు హైదరాబాద్‌కు వచ్చి ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా ఫార్ములా ఈ రేస్ ను స్వాగతించారు. స్వయంగా ఆయన కుమారుడే ఈ రేస్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఈవెంట్‌కు ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. దాదాపు రూ.700 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రభుత్వం స్వయంగా ఖర్చు పెట్టింది తక్కువే అయినా.. రాష్ట్రానికి జరిగిన లాభం మాత్రం చాలా ఎక్కువని స్పష్టం చేశారు. 2024లో కూడా రేస్ మన రాష్ట్రంలోనే జరగాలని, మరిన్ని పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ భావించారు.




# ఓరుగల్లు వాసుల గగనయానం కల నెరవేరబోతున్నది

- **ఎయిర్ పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం**
- **భూసేకరణ నిమిత్తం రైతులు, స్థానికులతో చర్చించిన మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ బ్యూరో, నవంబర్ 07 (జనం సాక్షి)** : ఓరుగల్లు వాసుల విమానయానం కల నెరవేరబోతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం కొండా సురేఖ , వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావలసిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో మాట్లాడారు. ఎయిర్ పోర్ట్ వస్తే స్థానిక ప్రజల జీవితాలు ఎలా మెరుగుపడతాయో సోదాహరణంగా వివరించి, వారిని ఒప్పించారు. ఎయిర్ పోర్ట్ కు భూములు అప్పగిస్తున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భూమి కోల్పోతున్న 233 మంది రైతులు, ప్లాట్ ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఇతర భూమి కేటాయించి, వారు కోరిన విధంగా మౌలిక సదుపాయలైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, ఇతర సదుపాయాలను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉందని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వరంగల్ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి స్పష్టం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప తోపాటు, భద్రకాళి 1000 స్తంభాల ఆలయం, వరంగల్ కోట కాకతీయ కట్టడాలు, మెగా టెక్స్టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రయాణికుల సర్వీసులతోపాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్టు అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ విమానాశ్రయానికి 150 కి.మీల దూరంలో మరో వాణిజ్య విమానాశ్రయం ఏర్పాటు నిబంధనల మేరకు కుదరదని చెప్పినా, సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని, జిఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు.భూములు అప్పగించేందుకు అంగీకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సురేఖఎయిర్ పోర్టు ఏర్పాటుకు భూములు అప్పగించేందుకు ఒప్పుకున్న రైతులు, స్థానిక ప్రజలకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించేందుకు కావలసిన నిధులు, రైతులకు కేటాయించే స్థలాలను పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేసి మౌలిక సదుపాయాల కల్పనకు, పరిహారం చెల్లింపుకు సమగ్ర నివేదికను రూపొందించి మంజూరి నిమిత్తం ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి సురేఖ ఆదేశించారు.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370